
RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..



'పెద్ది' టికెట్ ధరల పెంపు

తెలంగాణ హోం శాఖ కార్యదర్శిపై కోర్టు ధిక్కరణ పిటిషన్

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | గురువారం, జూన్ 11, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 53 | పేజీలు: 8 | వెల : రూ.1

# ఆగని నీటి యుద్ధం



హైదరాబాద్, జూన్ 10, (వాయిస్‌టుడే) : నీళ్లు, నిధులు, నియామకాలు.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షకు ఊపిరిలూదిన ప్రాథమిక నినాదాం. కానీ, ఆ నినాదాలు నినాదాలుగానే మిగిలిపోతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పుష్కర కాలం (12 ఏళ్లు) గడిచినా ఉమ్మడి ప్రాజెక్టుల నీటి వినియోగంలో నదీ జలాల వాటాల పంపకంలో ఆంధ్రప్రదేశ్ ఇప్పటి కీ తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తూనే ఉంది. కృష్ణా జలాల్లో ఇరు రాష్ట్రాలకు వాటాల కేటాయింపులో అప్పటి ప్రభుత్వం సరిగ్గా వ్యవహరించకపోవడంతో నష్టపోయామని మేధావులు, ఇంజినీర్లు, తెలంగాణ వాదులు అంటున్నారుకనీసం నిర్ణయించిన వాటాను సైతం ఉపయోగించుకో కుండా.. పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌కు వత్తా సు పలుకుతుండటాన్ని వారు ఎత్తిచూపుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత పరిస్థితి ఇంకా దిగజారిందని, పక్క రాష్ట్రానికి గేట్లు బార్లా తెరవ దంతో.. వాటాను మించి ఉపయోగించుకుంటుందని తెలంగాణ ఇంజినీర్లు చెబు తున్నారు. స్వరాష్ట్రంలోనూ జరుగుతున్న ఏపీ జల దోపిడీని పాలకులు చూసీ చూడనట్టుగా వ్యవహరించడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన మొదట్లో ఇరు రాష్ట్రాల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు కృష్ణా జలాలను 66:34 నిష్పత్తిలో వినియోగించుకోవాలి. అయితే ఈ ఒప్పందమే సరికాదని అందరూ అం టుంటే.. అసలు చేసుకున్న అగ్రిమెంట్ ప్రకారమైనా కృష్ణా జలాలను వినియోగించుకున్నారా అంటే.. అదీ లేదని అధికారిక గణాంకాలను చూస్తే అర్థం అవుతుంది. గడిచిన 12 ఏళ్లలో కృష్ణా జలాల్లో ఆంధ్రప్రదేశ్ వినియోగించిన మొత్తం శాతం 826.64 కాగా.. ప్రతి సంవత్సరం సగటున 68.88 శాతం (ఏపీకి 66 శాతం వాటా) తరలిస్తోంది. అంటే సగటున ప్రతి సంవత్సరం సుమారు 3 శాతం నీటిని అదనంగా వాడుకుంటున్నట్టుగా చెప్పవచ్చు. తెలంగా ణ విషయానికి వచ్చేసరికి.. 12 ఏళ్లలో 374.36 శాతం.. అంటే ఏటా సగటున 31.19 శాతం జలాలను మాత్రమే వాడుకున్నది.ఈ లెక్కన ప్రతి సంవత్సరం సగటున సుమారు 3 శాతం వరకు (తెలంగాణ వాటా 34 శాతం) కృష్ణా జలాలను తెలంగాణ నష్టపోయిందనే చెప్పవచ్చు. అంటే ఒక సంవత్సరంలో ఎంతమేర తెలంగాణ కృష్ణా నదీ జలాలను వాడుకోవాలో గడిచిన 12 ఏండ్ల లో అంతమేర నష్టపోయినట్టే. ఇది వందల టీఎంసీలలో ఉంటుంది. నిజానికి ప్రత్యేక తెలంగాణ వచ్చిందే.. నీళ్లు, నిధులు, నియామకాలలో దోపిడీ జరుతుందనే. అందుకే దశాబ్దాలుగా పోరాటం చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని తెచ్చుకున్నారు. కానీ,ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడినప్పటికీ.. ఇంకా జల దోపిడీ కొనసాగుతూనే ఉందని

(మిగతా 2వ పేజీలో)



## మోదీజీ వర్ధిల్లు నూరేళ్లు

### నెహ్రూ రికార్డును బద్దలు కొట్టిన మోదీ! కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

ప్రదాన మంత్రి నరేంద్రమోదీ రాబోయే 2047 సంవత్సరం వరకు భారత ప్రధానమంత్రిగా కొనసాగుతారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ప్రపంచంలోనే భారత్ ను విశ్వగురు స్థానంలో నిలబెట్టే వరకు మోదీ విశ్రమించబోరని చెప్పారు. భారత ప్రధానిగా 4398 రోజులు పూర్తి చేసుకుని పండిట్ జవహార్ లాల్ నెహ్రూ రికార్డును మోదీ బద్దలు కొట్టిన సందర్భాన్ని పురస్కరించుకుని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ లోని శ్రీమహాశక్తి ఆలయంలో స్థానిక బీజేపీ నేతలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మోదీ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని, అభివృద్ధిలో భారత్ ను ప్రపంచంలోనే నెంబర్ వన్ దేశంగా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా క్రుషి చేస్తున్న

(మిగతా 2వ పేజీలో)



### నిరంతరాయంగా 4,399 రోజులు

## ప్రధానిగా సేవలు

న్యూఢిల్లీ, జూన్ 10, (వాయిస్‌టుడే) : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారత ప్రజాస్వామ్య చరిత్రలో అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. అత్యధిక కాలం నిరంతరాయంగా ప్రధాని పదవిలో కొనసాగిన నేతగా జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉన్న రికార్డును ఆయన అధిగమించారు. నెహ్రూ 4,398 రోజుల పాటు ఈ పదవిలో ఉండగా, మోదీ 4,399 రోజులు పూర్తి చేసుకుని నూతన చరిత్రను లిఖించారు.ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని తెలంగాణకు చెందిన బీజేపీ నాయకులు రామచంద్రరావు ప్రధాని మోదీకి శు భాకాంక్షలు తెలిపారు. ఇది ఒక చారిత్రక మైలురాయి అని ఆయన 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. 140 కోట్ల భారతీయుల ఆకాంక్షలకు, అచంచలమైన నమ్మకానికి మోదీ నిదర్శనమని, ఆయన పదవీకాలం దేశ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయమని కొనియాడారు.నరేంద్ర మోదీ 2014 మే 26న తొలిసారిగా ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం 2019లో రెండోసారి, 2024 జూన్ 9న సంకీర్ణ ప్రభుత్వ సారథిగా మూడోసారి పగ్గాలు చేపట్టారు. మోదీ నాయకత్వంలో పేదరిక నిర్మూలన, మహిళా సాధికారత, ఆర్టికల్ 370 రద్దు, నక్సలిజం అణచివేత, సరిహద్దుల బలోపేతం వంటి కీలక రంగాల్లో దేశం గణనీయమైన పురోగతి సాధించిందని రామచంద్రరావు వివరించారు.మరోవైపు, ప్రధాని మోదీ ఘనతను అభినందిస్తూ

(మిగతా 2వ పేజీలో)



## మినాక్షీపై ఎలాంటి కేసులు లేవు

హైదరాబాద్, జూన్ 10 : మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభకు పోటీ చేస్తున్న కాంగ్రెస్ నా యకురాలు మీనాక్షి నటరాజన్ నామినేషన్‌ను తిరస్కరించడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఇది బీజేపీ పన్నిన కుట్ర అని, ఆ పార్టీ 'సీట్ల దొంగతనానికి' పాల్పడిందని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఇదొక చీకటి రోజని, ప్రజాస్వా మ్యంపై జరిగిన దాడిగా అభివర్ణించారమీనాక్షి నటరాజన్‌పై తెలంగాణలో ఎలాంటి క్రిమినల్ కేసులు లేవని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఓట్ల దొంగతనం తర్వాత ఇప్పుడు బీజేపీ సీట్ల దొంగతనానికి దిగిందని ఆరోపించారు. తెలంగాణకు చెందిన ఓ మాజీ కార్పొరేటర్ కేసుకు సంబంధించిన వివరాలను అఫిడవి ట్‌లో పొందుపరచలేదని బీజేపీ అభ్యంతరం వ్యక్తం చేయడంతో మధ్యప్రదేశ్‌లో రిటర్నింగ్ అధికారి ఆమె నామినేషన్‌ను తిరస్కరించారు. ఈ వ్యవహారంపై జైరాం రమేష్ నేతృత్వంలోని కాంగ్రెస్ బృందం ఎన్నికల సంఘాన్ని

(మిగతా 2వ పేజీలో)

## దేశ చరిత్రలో మహిళా సాధికారతకు తెలంగాణ ప్రభుత్వం

### కొత్త దిశ నిర్దేశించింది: మంత్రి పొన్నం ప్రభాకర్



సిద్దిపేట : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా దేశానికే ఆదర్శంగా నిలిచే కార్యక్రమాలను అమలు చేస్తోందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడమే కాకుండా, వారిని ఆర్టీసీ బస్సుల యజమానులుగా తీర్చిదిద్దిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేనని మంత్రి పేర్కొన్నారు. మహిళా శక్తి పథకం కింద మండల మహిళా సమాఖ్యలు తమ సొంత నిధులైన రూ.199.08 కోట్ల పెట్టుబడితో 553 టిజి ఎస్ఆర్ టిసి బస్సులను కొనుగోలు చేసి సంస్థకు అద్దెకు ఇవ్వడం మహిళల ఆర్థిక స్వావలంబనకు, సమిష్టి శక్తికి ప్రతీకగా నిలిచిందన్నారు. ఒకప్పుడు రుణాల కోసం ఎదురుచూసిన

(మిగతా 2వ పేజీలో)



### బసవతారకం రజతోత్సవానికి

## ఇద్దరు సీఎంలు

హైదరాబాద్, జూన్ 10, (వాయిస్‌టుడే) : బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ 25 ఏళ్ల ప్రస్థానాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న రజతోత్సవ వేడుకల ముగింపు సభను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు ఆసుపత్రి ఛైర్మన్, ప్రముఖ నటుడు శ్రీ నందమూరి బాలకృష్ణ ప్రకటించారు. జూన్ 22వ తేదీన హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ నోవాటెల్ హోటల్‌లో జరిగే ఈ కార్యక్రమానికి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో పాటు పలువురు కేంద్ర మంత్రులు, జాతీయ నాయకులు హాజరుకానున్నట్లు ఆయన వెల్లడించారు. సోమవారం తన పుట్టినరోజు సందర్భంగా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈ వివరాలను ఆయన తెలియజేశారు.ఈ ముగింపు వేడుకకు కేంద్ర ఆరోగ్య శాఖమంత్రి జె.పి. నడ్డా, భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు ముఖ్య అతిథులుగా హాజరవుతారని బాలకృష్ణ తెలిపారు. వీరితో పాటు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశిష్ట అతిథులుగా పాల్గొంటారని పేర్కొన్నారు. కేంద్ర విమానయాన శాఖ మంత్రి

(మిగతా 2వ పేజీలో)

## సొంతంగానే పోటీ చేస్తాం

### క్లారిటీ ఇచ్చిన అమిత్ షా



న్యూఢిల్లీ, జూన్ 10, (వాయిస్‌టుడే) : తెలంగాణలో బీజేపీ పార్టీ పొత్తులకు సంబంధించి కేంద్రమంత్రి అమిత్ షా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ఏ ప్రాంతీయ పార్టీతో పొత్తు ఉండదని తేల్చి చెప్పారు. ఒంటరిగానే తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే దక్షిణాది రాష్ట్రాలపై బీజేపీ హైకమాండ్ దృష్టి పెట్టినట్లు స్పష్టం చేశారు. ఏపీ, తమిళనాడు రాష్ట్రాల్లో పొత్తులు పెట్టుకోవడం వల్ల బీజేపీకి లాభం చేకూరలేదని భావిస్తున్న అధిష్ఠానం.. సొంతంగా ఎదగడంపై ఫోకస్ పెట్టింది.తెలంగాణలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కలిసే ఉన్నాయంటూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా కాంగ్రెస్ నేతలు పదే పదే తీవ్ర విమర్శలు చేస్తూనే ఉన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య రహస్య ఒప్పందాలు ఉన్నాయని.. అందుకే బీఆర్ఎస్ ప్రభుత్వ 10 ఏళ్ల పాలనలో జరిగిన అవినీతిపై నరేంద్ర మోదీ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని హస్తం పార్టీ నేతలు తీవ్ర విమర్శలు గుప్పిస్తూనే ఉన్నారు. ఈ నేపథ్యంలోనే బీజేపీ అగ్రనేత, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా కీలక ప్రకటన చేశారు. తాజాగా మీడియాతో చిట్ చాట్‌గా మాట్లాడిన కేంద్రమంత్రి అమిత్ షా.. తెలంగాణలో బీజేపీ ఏ పార్టీతో పొత్తు పెట్టుకునేది లేదని స్పష్టం చేశారు. ఒంటరిగానే ఎన్నికల్లో పోటీ చేసి.. తెలంగాణ గడ్డపై కాషాయ జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.అయితే అమిత్ షా చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు సరికొత్త చర్చకు దారి తీస్తున్నాయి. ఇది ఒక సాధారణ రాజకీయ ప్రకటనగా కాకుండా.. దక్షిణాది రాష్ట్రాల్లో పార్టీని విస్తరించేందుకు బీజేపీ అవలంబిస్తున్న దీర్ఘకాలిక వ్యూహానికి సంకేతంగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మరీ ముఖ్యంగా తెలంగాణలో ఇతర పార్టీలపై ఆధారపడకుండా.. సొంతంగానే బీజేపీని నిలబెట్టాలని దృష్టి పెట్టినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలు జరిగే ప్రతి రాష్ట్రంలో ఒంటరిగానే పోటీ చేసి.. బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే తమ లక్ష్యమని తాజాగా అమిత్ షా పేర్కొన్నట్లు తెలుస్తోంది.ఈ క్రమంలోనే

(మిగతా 2వ పేజీలో)



## రేవంత్ పాలనలో నిత్యం ఆడబిడ్డలపై అఘాయిత్యాలే

### ఖమ్మం బాలిక పై దురాగతం, మల్కాజ్ గిరిలో మహిళ కాల్చివేత ఘటనలు తీవ్రంగా కలిచివేశాయి

### సీఎం రేవంత్ రెడ్డి పాలనపై పట్టు కోల్పోయారు

### మహిళలపై అఘాయిత్యాలకు ప్రభుత్వానిదే బాధ్యత

### తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత


హైదరాబాద్, వాయిస్ టుడే : రేవంత్ రెడ్డి పాలనలో మహిళలపై నిత్యం అత్యాచారాలు, దాడులు జరుగుతున్నాయని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం రాష్ట్రంలో ఏదో ఒక చోట మహిళపై జరుగుతున్న దాడులు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. ఖమ్మం నగరంలో

(మిగతా 2వ పేజీలో)

వాయిస్ ఆఫ్ ప్రజలు
గురువారం, జూన్ 11, 2026

# ఆగని నీటి యుద్ధం

మేధావులు, ఇంజనీర్లు, తెలంగాణీయులు భగ్గుమంటున్నారు. రాష్ట్రం ఏర్పడిన సంవత్సరం (2014–15)లో తెలంగాణ తనకు కేటాయించిన వాటా (34 శాతం)లో కేవలం 30 శాతం మాత్రమే ఉపయోగించుకుంది.కానీ, ఏపీ తనకు కేటాయించిన (66 శాతం) వాటాను మించి 69.92 శాతం జలాలను వినయోగించుకుంది. 2015–17 వరకు ఒకటి.. అర శాతం వరకు తగ్గింది. 2023–24లో ఎన్నికల ప్రభావం కారణంగా 34 శాతానికి మించి చరిత్రలో మొదటిసారిగా తెలంగాణ 36.34 శాతం జలాలను వియోగించుకోవడం ఇక రికార్డు. ఆ తరువాత కూడా కేటాయింపుల దరిదాపుల్లోకి కూడా తెలంగాణ రాలేదు. పుష్కర కాలంలో కేవలం ఒకే ఒకసారి వాటాను మించి కృష్ణా నదీ జలాలను తెలంగాణ ఉపయోగించుకుంది. ఇక మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపొంది.. పాలనా పగ్గాలు చేపట్టిన తరువాత.. పరిస్థితి మరింత దారుణంగా తయారయ్యింది. 2024–25లో 28.27 శాతం జలాలను మాత్రమే తెలంగాణ వినియోగించుకోగా.. ఏపీ మాత్రం 72.73 శాతం తరలించుకుపోయింది. ఇక ఎన్నడూ లేని విధంగా 2025–26లో ఇప్పటి వరకు కేవలం 25.10 శాతం మాత్రమే జలాలను తెలంగాణ వినయోగించుకుంటే.. పుష్కర కాలంలోనే అత్యధికంగా ఏపీ 74.90 శాతం జలాలను తరలించుకుపోవడం గమనార్హం. అంటే ఈ సంతవ్సరం వాటా (66శాతం) కంటే సుమారు 10 శాతం జలాలను అదనంగా తరలించుకుపోవడాన్ని తెలంగాణ మేధావులు, ఇంజనీర్లు, తెలంగాణీయులు తీవ్రంగా ఆక్షేపిస్తున్నారు.ఈ ఏడు ఎల్‌నినో ప్రభావం కారణంగా సాధారణ వర్షాలు సరిగ్గా కురవవని వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇ ప్పటికే రిజర్వాయర్లలో జలా లు అడుగంటాయి. ఈ నేపథ్యంలో ఏపీ జలచౌర్యానికి అడ్డుకట్ట



వేయాల్సిన కాంగ్రెస్ పార్టీ అలసత్వం వహిస్తుంద న్న విమర్శలున్నాయి. కాంగ్రెస్ పార్టీ పాలనా పగ్గాలు చేపట్టిన తరువాతనే ఏపీ అధ్యధికంగా జల దోపిడీ చేస్తుండటాన్ని తెలంగాణీయులు ఎత్తిచూపుతున్నారు.

# నిరంతరాయంగా 4,399 రోజులు ప్రధానిగా సేవలు

కేంద్ర కేబినెట్ తీర్మానం చేసింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోంమంత్రి అమిత్ షా సహా పలువురు బీజేపీ అగ్రనేతలు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా పలు ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించార్నϲ


**బాబు, లోకేష్ శుభాకాంక్షలు**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసల వర్షం కురిపించారు. సుదీర్ఘకాలం ప్రధానిగా కొనసాగుతూ ఒక చారిత్రక మైలురాయిని అందుకున్న సందర్భంగా మోదీకి ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. కేవలం దేశాన్ని పాలించడమే కాకుండా, దాని గతిని మార్చే కొద్దిమంది నేతల్లో మోదీ ఒకరని చంద్రబాబు కొనియాడారు.గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వరుసగా 4,399 రోజులు ప్రధానిగా సేవలందించారని, ఈ ప్రయాణంలో ప్రతి స్థాయిలో భారతదేశాన్ని మార్చడానికి విశేషంగా కృషి చేశారని చంద్రబాబు పేర్కొన్నారు. సామాన్యుడి జీవితం నుంచి ప్రపంచ వేదికపై దేశ ప్రతిష్ఠ వరకు ప్రతి అంశంలోనూ ఆయన ముద్ర ఉందని వివరించారు. “ఇంట్లోని మంచినీటి కుళాయి నుంచి చంద్రయాన్ విజయం వరకు, పొలంలోని రైతు ఆకాంక్షల నుంచి సరిహద్దులోని సైనికుడి ధైర్యం వరకు.. ప్రగతి ఫలాలు ప్రతి ఒక్కరికీ అందేలా మోదీ చూశారు” అని అన్నారు.బలహీన వర్గాలకు మద్దతిస్తూనే, ఆర్థిక సంస్కరణలతో అభివృద్ధికి బాటలు వేయడం ఆయన పాలనలోని ప్రత్యేకత అని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. మోదీ నాయకత్వంలో నేడు భారతదేశం తన భవిష్యత్తుపై మరింత విశ్వాసంతో, లక్ష్యాలపై మరింత ఆశావహ దృక్పథంతో ఉందని తెలిపారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున మోదీకి మరోసారి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. వికసిత భారత్ అనే మోదీ దార్శనికతకు అనుగుణంగా స్వర్ణాంధ్రను నిర్మించేందుకు తాము కట్టుబడి ఉన్నామని చంద్రబాబు స్పష్టం చేశారు.



**మోదీ రికార్డు అనితరసాధ్యం: నారా లోకేశ్**

ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ వరుసగా మూడోసారి కొనసాగుతుండడంపై ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వరుసగా ఎన్నికై, దేశాన్ని అత్యధిక కాలం పాలించిన నేతగా మోదీ నిలవడం చరిత్రాత్మకమని అన్నారు.ఈ విషయంపై నారా లోకేశ్ ఒక ప్రకటన విడుదల చేస్తూ, “మన దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును అధిగమించి మోదీ నెలకొల్పిన ఈ రికార్డు అనితరసాధ్యం” అని కొనియాడారు. 12 ఏళ్ల పాలనలో నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే ఒక అజేయశక్తిగా సగర్వంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు.ప్రజలకు అవకాశాలు, గౌరవం కల్పించడంతో పాటు, దేశాన్ని స్వావలంబన, సాధికారత దిశగా నడిపించిన ఘనత మోదీకే దక్కుతుందని లోకేశ్ ప్రశంసించారు. మోదీ సమర్థవంతమైన నాయకత్వానికి జేజేలు పలుకుతున్నట్లు ఆయన తన ప్రకటనలో వివరించారు.



## రోహింగ్యా క్యాంపుల్లో తీవ్రవాద కార్యకలాపాలు.. బంగ్లాదేశ్‌లో కలకలం

## రోహింగ్యా క్యాంపుల్లో పాక్, టర్కీ ఎన్జీవోల తీవ్రవాద కార్యకలాపాలు

**మానవతా సాయం పేరుతో ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాయని ఆరోపణ**

**బంగ్లాదేశ్ పత్రిక ‘సోనార్ బంగ్లా’ సంచలన నివేదిక వెల్లడి**

**నిధులు, ఆయుధాల సరఫరాపై స్థానికుల్లో తీవ్ర ఆందోళన**

**ఎన్జీవోలపై కఠిన నిఘా పెట్టాలని పెరుగుతున్న డిమాండ్లు**

బంగ్లాదేశ్‌లోని రోహింగ్యా శరణార్థి శిబిరాల్లో మానవతా సాయం ముసుగులో పాకిస్థాన్, టర్కీలకు చెందిన కొన్ని అంతర్జాతీయ ఇస్లామిక్ స్వచ్ఛంద సంస్థలు తీవ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నట్లు ఒక నివేదిక సంచలన ఆరోపణలు చేసింది. కాక్స్ బజార్ ప్రాంతంలోని ఈ శిబిరాలను, వాటి పరిసరాలను సదరు సంస్థలు తమ కార్యకలాపాలకు సురక్షిత స్థావరాలుగా మార్చుకున్నాయని ఆ నివేదిక పేర్కొంది. బంగ్లాదేశ్ వార్తాపత్రిక ‘సోనార్ బంగ్లా’ ప్రచురించిన కథనం ప్రకారం.. గత రెండేళ్లుగా ఈ స్వచ్ఛంద సంస్థలు తమ కార్యకలాపాలను గణనీయంగా విస్తరించాయి. మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని ప్రస్తుత మధ్యంతర ప్రభుత్వ హయాంలో పాకిస్థాన్, టర్కీలకు చెందిన సీనియర్ సైనిక నిఘా అధికారులు ఈ ప్రాంతంలో సర్వేలు కూడా నిర్వహించినట్లు ఆ నివేదిక వెల్లడించింది. సుమారు పది లక్షల మందికి పైగా ఆశ్రయం పొందుతున్న రోహింగ్యా సంక్షోభాన్ని కొన్ని సంస్థలు తమ రాజకీయ, సైద్ధాంతిక ప్రయోజనాల కోసం పావుగా వాడుకుంటున్నాయని పేర్కొంది. ఇస్లామిక్ రిలీఫ్, ముస్లిం ఎయిడ్, మెర్సీ మలేషియా, ఎస్కేబీ (స్మాల్ కైండ్‌నెస్ ఆఫ్ బంగ్లాదేశ్) వంటి పలు సంస్థల పేర్లను ఈ నివేదికలో ప్రస్తావించారు. ముఖ్యంగా ఎస్కేబీ సంస్థకు జమాత్–ఎ–ఇస్లామీ నేతలతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ పరిణామాలను స్థానికులు ‘పాక్–టర్కీ శకం’గా అభివర్ణిస్తూ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే మాదకద్రవ్యాలు, ఆయుధాల అక్రమ రవాణా, ఉగ్రవాదుల చొరబాట్లపై సర్వత్రా భయాందోళనలు నెలకొన్నాయి. కొన్ని స్వచ్ఛంద సంస్థలు ఈ సంక్షోభాన్ని కొనసాగించడం ద్వారా లబ్ధి పొందుతున్నాయని, రోహింగ్యాలను తిరిగి తమ స్వదేశానికి పంపే ప్రయత్నాలను అడ్డుకుంటున్నాయని ‘రోహింగ్యా రిపాట్రియేషన్ స్ట్రగుల్ కమిటీ’ చైర్మన్ హమీదుల్ హక్ చౌదరి ఆరోపించారు. ఈ సంస్థల కార్యకలాపాలపై కఠిన నిఘా ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు. కాగా, ఈ నివేదికలోని ఆరోపణలపై బంగ్లాదేశ్ ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి స్పందన వెలువడలేదు.

## రేవంత్ పాలనలో నిత్యం ఆడబిడ్డలపై అఘాయిత్యాలే

12 ఏళ్ల బాలికపై అఘాయిత్యానికి ఒడిగట్టి ఆ బాలికను నాలుగో అంతస్తు నుంచి తోసేసి హత్య చేయాలని ప్రయత్నించిన ఘటన దారుణమని కవిత అన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోనే ఇలాంటి దారుణాలు జరుగుతుంటే మారుమూల ప్రాంతాల్లో మహిళలు, బాలికల భద్రత సంగతేంటనీ ప్రశ్నించారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో మైనర్ బాలికపై జరిగిన అఘాయిత్యం ఘటనలో నిందితుడికి కఠిన శిక్షపడేలా చర్యలు తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు. అటు మల్కాజ్ గిరిలో ఓ వ్యక్తి తన భార్యను తుపాకీ తో కాల్చి చంపిన ఘటన దారుణమన్నారు. మూడు నెలల క్రితమే నిందితుడు తన భార్యను కాల్చిచంపుతానంటూ బహిరంగంగా బెదిరించాడని కవిత గుర్తు చేశారు. అప్పుడే పోలీసులు స్పందించి చర్యలు తీసుకునే ఉంటే ఓ మహిళ నిండు ప్రాణం బలయ్యేదని కాదన్నారు.

**సీఎం పాలనపై పట్టుకోల్పోయారు**

మహిళల నేరాలను అరికట్టటంలో రేవంత్ రెడ్డి ఘోరంగా విఫలమయ్యారని కవిత అన్నారు. ఈ ప్రభుత్వం నిర్లక్ష్యంగా కారణంగా మహిళలపై అఘాయిత్యాలు పెరిగాయని ఆరోపించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు గాడి తప్పాయని...ఖమ్మం, మల్కాజ్ గిరి ఘటనలే అందుకు సాక్ష్యమని కవిత అన్నారు. పాలన పై సీఎం రేవంత్ రెడ్డి పట్టు కోల్పోయారని కవిత విమర్శించారు. ఇకనైనా మేల్కొని మహిళల రక్షణ పై యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని కవిత డిమాండ్ చేశారు. ఖమ్మం, మల్కాజ్ గిరి ఘటనల్లో నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

**చివరి శ్వాస వరకు ప్రజా సమస్యలపై పోరాడారు**

తెలంగాణ ఉద్యమకారుడు, సోషలిస్ట్ నాయకుడు మురలీధర్ దేశ్ పాండే మరణం తనను తీవ్రంగా కలిచి వేసిందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. వారి మృతి తెలంగాణ సమాజానికి, ముఖ్యంగా కళాకారుల లోకానికి తీరని లోటన్నారు. కొత్త పేట్ లోని మురళీధర్ దేశ్ పాండే నివాసం లో ఆయన పార్థీవ దేహానికి బుధవారం కవిత నివాళులు అర్పించారు. తెలంగాణ మలిదశ ఉద్యమ సమయంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జానపద, సాంస్కృతిక కళాకారులను ఏకం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని చెప్పారు. కళాకారుల హక్కుల కోసం, వారి గుర్తింపు, సంక్షేమం కోసం చివరి శ్వాస వరకు కొట్లాడరన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం గళమెత్తిన సోషలిస్టు నాయకుడు మురళీధర్ దేశ్‌పాండే పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని చెప్పారు. వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు, తోటి ఉద్యమకారులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ‘పెద్ది’ టికెట్ ధరల పెంపు: తెలంగాణ హోం శాఖ కార్యదర్శిపై కోర్టు ధిక్కరణ పిటిషన్

రామ్ చరణ్ కథానాయకుడిగా నటించిన ‘పెద్ది’ చిత్ర టికెట్ ధరల పెంపు వివాదం తెలంగాణ హైకోర్టుకు చేరింది. ఈ సినిమా టికెట్ ధరలను పెంచుకునేందుకు అనుమతిస్తూ జారీ చేసిన మెమోను సవాల్ చేస్తూ దాఖలైన కోర్టు ధిక్కరణ పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. ప్రభుత్వం జారీ చేసిన ఈ మెమో ప్రాథమికంగా చట్టవిరుద్ధంగా కనిపిస్తోందని న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ‘పెద్ది’ సినిమాకు 10 రోజుల పాటు టికెట్ ధరలు పెంచుకునేందుకు అనుమతిస్తూ 2న హోం శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, ఇది జీవో 121కు, గతంలో కోర్టు ఇచ్చిన ఆదేశాలకు విరుద్ధమని పేర్కొంటూ న్యాయవాది దాచేపల్లి చంద్రబాబు పిటిషన్ దాఖలు చేశారు. హోం శాఖ ముఖ్య కార్యదర్శి శిఖా గోయల్ కోర్టు ఆదేశాలను ఉద్దేశపూర్వకంగా ధిక్కరించారని పిటిషనర్ తరపు న్యాయవాది విజయ్ గోపాల్ వాదనలు వినిపించారు. వాదనలు విన్న న్యాయస్థానం, టికెట్ ధరల విషయంలో ఇప్పటికే ఉన్న మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని ప్రభుత్వానికి సూచించింది. హోంశాఖ నుంచి పూర్తి వివరాలు సేకరించడానికి సమయం కావాలని ప్రభుత్వం తరపు న్యాయవాది కోర్టును కోరారు. దీంతో తదుపరి విచారణను ఉన్నత న్యాయస్థానం ఈ నెల 15వ తేదీకి వాయిదా వేసింది. భారీ బడ్జెట్ సినిమాల టికెట్ ధరల పెంపు వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లో తరచుగా వివాదాస్పదమవుతోంది. ‘పెద్ది’ సినిమా టికెట్ల పెంపుపై ఆంధ్రప్రదేశ్‌లోనూ పలు పిటిషన్లు విచారణలో ఉన్న విషయం తెలిసిందే.

## మోదీజీ వర్ధిల్లు నూరేళ్లు

మోదీకి భగవంతుడి ఆశీస్సులు అందించాలని కోరుతూ బండి సంజయ్ ఈ పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి క్రిష్ణారెడ్డి, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, స్థానిక బీజేపీ కార్పొరేటర్లతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ. ‘దేశ ప్రధానిగా 4,398 రోజులు ప్రధానిగా పూర్తి చేసుకుని జవహర్ లాల్ నెహ్రూ రికార్డును బద్దలు కొట్టి అత్యధిక కాలం ప్రధానిగా చేసిన మహానుభావుడు నరేంద్రమోదీ. ఈ నేపథ్యంలో నాతోపాటు ఎంతో మంది దేశవ్యాప్తంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. నెహ్రూ పాలనలో అవినీతి, అరాచకాలు, అస్తవ్యస్త, బంధుప్రీతి పాలన కొనసాగింది. కానీ మోదీ పాలనలో అందుకు భిన్నంగా అవినీతి, బంధుప్రీతికి తావు లేకుండా నిజాయితీ, నిబద్ధతతో పాలనను కొనసాగిస్తున్నారని కొనియాడారు. మోదీ 12 ఏళ్ల పాలనలో దేశంలోని 25 కోట్ల మందిని పేదరికం నుండి బయట పడేశారు. రోడ్లు, రైల్వే, ఎయిర్, టెలికమ్యూనికేషన్ రంగాల్లో అనూహ్యామైన ప్రగతి సాధించారు. పట్టణాలతోపాటు గ్రామీణ ప్రాంతాలను కూడా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తున్నారు. అవినీతికి తావులేకుండా సమాజంలోని అట్టడుగునున్న చిట్ట చివరి వ్యక్తికి కూడా సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత మోదీకే దక్కుతుంది. అలాంటి గొప్ప వ్యక్తి నిండు నూరేళ్లు వర్ధిల్లాలి. 2047 వరకు దేశ ప్రధానిగా కొనసాగాలి. మోదీకి అమ్మవారు ఆయురారోగ్యాలతోపాటు శక్తిని కూడా ప్రసాదించాలని కోరుతున్నారు. మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ పత్రాలను తిరస్కరించిన వ్యవహారం ఎన్నికల కమిషన్ పరిధిలోనిది. ఈ అంశాన్ని ఎన్నికల కమిషన్ చూసుకుంటుంది.

## మినాక్షిపై ఎలాంటి కేసులు లేవు

కలిసేం దుకు ప్రయత్నించగా, వారిని అడ్డుకున్నారని సమాచారం. దీనిపై న్యాయస్థానాన్ని ఆశ్రయి స్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. అయితే, ఈ కేసుకు సంబంధించిన సమాచారాన్ని కాంగ్రెస్ అంతర్గత నేతలే తమకు అందించారని మధ్యప్రదేశ్ బీజేపీ మంత్రి ఒకరు చెప్పడం గమనార్హం. మరోవైపు, ప్రతిపక్షాలను అణచివేసి, దేశంలో ఏక పార్టీ పాలనను స్థాపించడానికే బీజేపీ ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని మీనాక్షి నటరాజన్ ఆరోపించారు.

## దేశ చరిత్రలో మహిళా సాధికారతకు తెలంగాణ ప్రభుత్వం

స్వయం సహాయక సంఘాల మహిళలు నేడు ఆస్తుల యజమానులుగా, పెట్టుబడిదారులుగా ఎదగడం తెలంగాణ ప్రభుత్వ మహిళా సాధికారత విధానాలకు నిదర్శనమని మంత్రి తెలిపారు. ఒక్కో బస్సుకు నెలకు రూ.69,468 అద్దె లభిస్తుండగా, మొత్తం 553 బస్సుల ద్వారా ప్రతి నెల రూ.3.84 కోట్ల ఆదాయం మహిళా సమాఖ్యలకు అందుతోందన్నారు. ఇప్పటివరకు రూ.20.34 కోట్ల అద్దె ఆదాయం మహిళా సంఘాలకు చేరడం ఈ పథకం విజయాన్ని స్పష్టంగా చాటుతోందని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళలు కేవలం లబ్ధిదారులుగా కాకుండా ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములు, ఆస్తుల యజమానులు, ఆదాయ సృష్టికర్తలుగా మారుతున్నారని మంత్రి పేర్కొన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కూడా ఈ పథకం ఎంతో దోహదపడుతోందన్నారు. అదేవిధంగా మహాలక్ష్మి పథకం విజయవంతమైన అమలులో ఈ బస్సులు కీలక పాత్ర పోషిస్తున్నాయని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ఇప్పటివరకు 315 కోట్లకు పైగా మహిళా ప్రయాణికులు లబ్ధి పొందారని చెప్పారు. ఈ పథకం ద్వారా మహిళలు సుమారు రూ.10,950 కోట్ల ప్రయాణ వ్యయాన్ని ఆదా చేసుకోగలిగారని పేర్కొన్నారు.

## బసవతారకం రజతోత్సవానికి ఇద్దరు సీఎంలు

కింజరాపు రామ్మోహన్ నాయుడు, కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్, తెలంగాణ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారని వివరించారు.

**సేవా పథంలో 25 ఏళ్లు.. భవిష్యత్‌పై కీలక ప్రకటనలు**

2000వ సంవత్సరంలో తన తల్లిదండ్రులు స్వర్గీయ నందమూరి తారకరామారావు, శ్రీమతి బసవతారకం ఆశయాలకు అనుగుణంగా ఈ ఆసుపత్రిని ప్రారంభించామని బాలకృష్ణ గుర్తుచేసుకున్నారు. లాభాపేక్ష లేకుండా, అంతర్జాతీయ ప్రమాణాలతో క్యాన్సర్ రోగులకు సేవలందించడమే లక్ష్యంగా గత 25 ఏళ్లుగా సంస్థ పనిచేస్తోందన్నారు. గత సంవత్సర కాలంగా రజతోత్సవాల సందర్భంగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఈ వేడుకల ద్వారా గడిచిన కాలాన్ని సమీక్షించుకుంటూ, భవిష్యత్ కార్యాచరణను కూడా ఆవిష్కరించారు. హైదరాబాద్‌లోని ఆసుపత్రి ప్రాంగణంలో అత్యాధునిక సౌకర్యాలతో “నార్త్ బ్లాక్” నిర్మాణం, అలాగే ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలోని తుళ్లూరులో మరో నూతన ఆసుపత్రి నిర్మాణాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ 25 ఏళ్ల ప్రయాణంలో సహకరించిన ప్రతి ఒక్కరినీ స్మరించుకుంటూ, వారి స్ఫూర్తితోనే ముందుకు సాగుతామని స్పష్టం చేశారు.మీడియా సమావేశానికి ముందు, నందమూరి బాలకృష్ణ తన పుట్టినరోజును ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్యాన్సర్ బాధిత చిన్నారుల మధ్య జరుపుకున్నారు. సిబ్బంది ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను చిన్నారులతో కలిసి కట్ చేసి, వారికి పంచిపెట్టారు. అనంతరం వారికి ఆటబొమ్మలు, ఇతర బహుమతులు అందించి వారి ముఖాల్లో ఆనందం నింపారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి పలువురు ఉదారంగా విరాళాలు అందించారు. హైదరాబాద్‌కు చెందిన శ్రీ సీతారామారాజు అందించిన లక్ష రూపాయల విరాళాన్ని బాలకృష్ణ స్వీకరించారు. త్రివేణి, కృష్ణవేణి పాఠశాలల విద్యార్థులు క్యాన్సర్ రోగుల సహాయార్థం సేకరించిన రూ. 1,01,116 విరాళాన్ని ఆయకు అందజేశారు. చిన్న వయసులోనే విద్యార్థులు చూపిన సేవాగుణాన్ని బాలకృష్ణ ప్రత్యేకంగా అభినందించారు. అమరావతిలో నిర్మించనున్న ఆసుపత్రి కోసం శ్రీ కాకర్ల రాఘవేంద్ర రావు అందించిన రూ. 10 లక్షల చెక్కును కూడా ఆయన స్వీకరించారు. దాతలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో బాలకృష్ణతో పాటు ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ డాక్టర్ టి. సుబ్రహ్మణ్యేశ్వర రావు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఫణికోటేశ్వర రావు, అకడమిక్స్ అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ కల్పనా రఘునాథ్, పలువురు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సొంతంగానే పోటీ చేస్తాం

దక్షిణాది రాష్ట్రాలు.. మరీముఖ్యంగా తెలంగాణపై బీజేపీ ప్రత్యేక దృష్టి పెట్టిందని కూడా అమిత్ షా తేల్చి చెప్పినట్లు సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లలో బీజేపీ.. ఎక్కువకాలం ప్రాంతీయ పార్టీలపై ఆధారపడటం వల్ల.. స్వతంత్రంగా బలాన్ని పెంచుకోలేకపోయామనే భావన బీజేపీ అగ్రనాయకత్వానికి వచ్చిందని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి. అందుకే ఇతర పార్టీలపై ఆధారపడకుండా.. బీజేపీ బలాన్ని సొంతంగా పెంచాలని యోచిస్తున్నట్లు అమిత్ షా వ్యాఖ్యలు అర్థం చేసుకోవాలని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.ప్రాంతీయ పార్టీలతో పొత్తు పెట్టుకోవడం వల్ల.. అప్పటికప్పుడు ఎన్నికల సమయంలో కొన్ని సీట్లు, ఇతర పార్టీలతో కలిసి అధికారంలోకి వచ్చినప్పటికీ.. దీర్ఘకాలంలో మాత్రం అవి బీజేపీని ఎదగకుండా అడ్డుకుంటున్నాయనే ఆలోచనకు బీజేపీ వచ్చినట్లు తెలుస్తోంది. అందుకే పొత్తుల ద్వారా సీట్లు, అధికారాన్ని దక్కించుకోవడం కంటే.. కాస్త ఆలస్యమైనా సరే సొంతంగా కేడర్, ఓటు బ్యాంకును సాధించాలనే లక్ష్యంతో కమలం పార్టీ అడుగులు వేస్తున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు. జాతీయ పార్టీగా ఉన్న శాశ్వతంగా నిలదొక్కుకోవాలంటే.. ఇతర పార్టీలపై ఆధారపడకుండా సొంత బలంతో ఎదగాల్సిందేననే బీజేపీ నాయకత్వం ఆలోచిస్తుందని అభిప్రాయపడుతున్నారు.అమిత్ షా చేసిన ప్రకటనతో ఇప్పుడు తెలంగాణలో త్రిముఖ పోరు నెలకొననుంది. నిజంగానే బీజేపీ పొత్తులు లేకుండా ఎన్నికల బరిలోకి దిగితే.. తెలంగాణ రాజకీయాలు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల మధ్య త్రిముఖ పోరుగా కొనసాగనున్నాయని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

వాయిస్ ఆఫ్ ప్రజాలు
హైదరాబాద్
గురువారం 11 జూన్ 2026

## సెన్సార్ బోర్డు సభ్యురాలిగా గీతం అధ్యాపకురాలు

### సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్, హైదరాబాద్ రీజియన్‌లో నియామకం



పటాన్ చెరు (వాయిస్ టుడే): హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ మైథిలి మారట్ అనూప్ ను, భారత ప్రభుత్వ సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీ.బీ.ఎఫ్.సీ), హైదరాబాదు రీజియన్ సలహా మండలి సభ్యురాలిగా నియమించింది. సీ.బీ.ఎఫ్.సీ., హైదరాబాదు ప్రాంతీయ అధికారి డాక్టర్ రాహుల్ గౌలికర్ జారీచేసిన అధికారిక ప్రకటన ప్రకారం, డాక్టర్ మైథిలి మూడేళ్ల కాలానికి లేదా తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు, ఏది ముందు అయితే అది, సలహా మండలిలో సేవలందిస్తారు.

డాక్టర్ మైథిలి మారట్ అనూప్ ఒక ప్రఖ్యాత ప్రదర్శన కళాకారిణి, విద్యావేత్త, పరిశోధకురాలు. ఆమె రెండు దశాబ్దాలకు పైగా భారతీయ శాస్త్రీయ నృత్యానికి, ముఖ్యంగా మోహినియాట్టానికి అంకితభావంతో సేవలందిస్తున్నారు. ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిలేషన్స్ (ఐసీసీఆర్), దూరదర్శన్– రెండింటిలోనూ ప్యానెల్ సభ్యురాలిగా ఉన్న ఆమె, తన కళా నైపుణ్యానికి, పాండిత్యపరమైన కృషికి విస్తృత గుర్తింపు పొందారు. ఆమె విశిష్టమైన వృత్తి జీవితంలో అనేక ప్రశంసలు పొందిన ఏకపాత్రాభినయ నాటకాలు, నృత్య చిత్రాలు, 'ప్రేమ్ రాక్స్ రస; పూతప్పాట్టు, దుశాల' వంటి ప్రముఖ నాటకాలలో ప్రధాన పాత్రలు ఉన్నాయి. ప్రదర్శన కళల రంగానికి ఆమె చేసిన సేవలకు గుర్తింపుగా, తెలంగాణ సంగీత నాటక అకాడమీ ఆమెను ప్రతిష్టాత్మక 'రుక్మిణి దేవి అరుండేల్ అవార్డు 2025'తో సత్కరించింది.

తన కళాత్మక విజయాలతో పాటు, డాక్టర్ మైథిలి ఐఐటీ బొంబాయి నుంచి పిహెచ్.డి. పట్టా పొందారు. హైదరాబాదులోని గీతంలో అసోసియేట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్నారు. ఆమె రచయిత్రి కూడా. పరిశోధన, బోధన, సృజనాత్మక అభ్యాసం ద్వారా నృత్యం, నాటకం, సాంస్కృతిక అధ్యయన రంగాలను ఆమె రచనలు ముందుకు తీసుకువెళ్తున్నాయి. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ ఇన్–ఛార్జి డైరెక్టర్ డాక్టర్ శామ్యూల్ థరు, ఆతిథ్య విభాగం–క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ తదితరులు డాక్టర్ మైథిలి నియామకంపై హర్షం వెలిబుచ్చారు. ఇది విశ్వవిద్యాలయానికి, దాని విద్యా సమాజానికి (అకడమిక్ కమ్యూనిటీ) గర్వకారణమని వారు అభివర్ణించారు.

## రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శాపురం నరసింహారెడ్డి



పటాన్ చెరు (వాయిస్ టుడే): కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ముత్తంగి డివిజన్ (GHMC-265) శాపురం నరసింహారెడ్డి రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, ముత్తంగి డివిజన్ పరిధిలోని ప్రజా సమస్యలు మరియు కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై చర్చించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేయాలని ఇరువురు నాయకులు అభిప్రాయ పడ్డారు. శాపురం నరసింహారెడ్డి మాట్లాడుతూ, ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## బౌరంపేట్ డివిజన్ సింహపురి కాలనీలో ఐమాస్ లైట్లు ప్రారంభం



కుత్బుల్లాపూర్ జూన్ 10(వాయిస్ టుడే): మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఎంపీ లాడ్స్ నిధులతో బౌరంపేట్ డివిజన్ సింహపురి కాలనీ లో 2 ఐమాస్ లైట్లు ఏర్పాటు చేయడం జరిగింది. బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు డా ఎస్ మల్లారెడ్డి కొబ్బరికాయ కొట్టి స్విచ్ ఆన్ చేసి ప్రారంభించడం జరిగింది. బీజేపీ నాయకులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు నల్ల రామచంద్రరెడ్డి సరు సత్తిరెడ్డి దమ్మ ప్రభాకర్ రెడ్డి మురళి కృష్ణ శివప్రసాద్ అశోక్ రెడ్డి, ప్రమోద్ కుమార్, రామ్ కుమార్,నల్ల రాజిరెడ్డి, సాయికిరణ్, సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

## టీజీఎస్ ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఐటీ)గా ఎం.రాజశేఖర్

**ఐటి విభాగాన్ని మరింత బలోపేతం చేస్తాం**

**ప్రయాణికులకు డిజిటల్ సేవలు విస్తరిస్తాం: ఈడీ ఎం. రాజశేఖర్**

**ఎండీ వై. నాగిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఈడీ...**



సికింద్రాబాద్, జూన్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ ఆర్టీసీ) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఐటీ,పి, ఎ.ఎం ᴕ లీగల్) గా సీనియర్ అధికారి ఎం. రాజశేఖర్ బుధవారం హైదరాబాద్‌లోని బస్ భవన్ లో అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన టీజీఎస్ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. సంస్థ ఉన్నతాధికారులు, సిబ్బంది నూతన ఈడీకి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎం. రాజశేఖర్ మాట్లాడుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా ఆర్టీసీ ఐటి విభాగాన్ని మరింత బలోపేతం చేస్తామని, ప్రయాణికులకు టికెట్ బుకింగ్, లైవ్ బస్ ట్రాకింగ్ వంటి డిజిటల్ సేవలను మరింత సులభతరంగా అందుబాటులోకి తీసుకువస్తామని స్పష్టం చేశారు. ఐటి విభాగంతో పాటు పర్సనల్, అస్సెట్ మేనేజ్‌మెంట్, లీగల్ విభాగాల బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, సంస్థ ఆదాయ వనరులను పెంచడంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు. సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, అంతర్గత పరిపాలనను వేగవంతం చేస్తామని, అలాగే సంస్థకు సంబంధించిన న్యాయపరమైన అంశాలను సకాలంలో పరిష్కరించి ఆర్టీసీ ప్రయోజనాలను కాపాడుతామని ఆయన పేర్కొన్నారు. యాజమాన్యం, అధికారులు, కార్మికులను సమన్వయం చేసుకుంటూ టీజీఎస్ ఆర్టీసీని ప్రజలకు మరింత చేరువ చేసేందుకు సామూహికంగా కృషి చేస్తామని ఈడీ రాజశేఖర్ తెలిపారు.

# సంపద కార్పొరేట్‌లకు... భారాలు ప్రజలకు

### ఇదే మోడీ ఆర్థిక విధానం



కుత్బుల్లాపూర్ జూన్ 10(వాయిస్ టుడే ): ధరల దోపిడీపై, ప్రజలపై మోపిన భారాన్ని వెంటనే తగ్గించాలి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ముందు సిపిఐ ఆధ్వర్యంలో భారీ నిరసన ధర్నా వియస్. బోస్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోల్--డీజిల్, వంటగ్యాస్, విద్యుత్ చార్జీలు, విద్యా--వైద్య ఖర్చులు నిరంతరం పెరుగుతూ సామాన్య ప్రజల జీవనాన్ని దుర్భరంగా మారుస్తున్నాయని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ధరల నియంత్రణలో పూర్తిగా విఫలమయ్యాయని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) తీవ్రంగా ఖండిస్తోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వియస్. బోస్ అన్నారు. సీపీఐ రాష్ట్ర సమితి సమితి పిలుపులో భాగంగా మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సీపీఐ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో భారీ నిరసన ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వియస్. బోస్ మాట్లాడుతూ ప్రజల జీవన వ్యయం ఎంత బాగా పెరిగిందని, 2014లో సుమారు 410 ఉన్న గృహ వినియోగ ఎల్ పి జి సిలిండర్ ధర ప్రస్తుతం 1150 దాటిందన్నారు, అంటే 100 శాతానికి పైగా పెరుగుదల అయిందన్నారు. పెట్రోల్ ధరలు లీటర్‌కు 70 నుండి 117కు చేరుకున్నాయని, డీజిల్ ధరలు కూడా భారీగా పెరిగాయన్నారు. వంటనూనె ధరలు కొన్నేళ్లలో లీటర్‌కు 90--100 నుండి 170--200 వరకు పెరిగాయని, పప్పుధాన్యాలు, కూరగాయలు, పాలు, గుడ్లు, బియ్యం ధరలు కూడా నిరంతరం పెరుగుతుండటంతో ఒక మధ్యతరగతి కుటుంబం నెలవారీ ఖర్చు గత దశాబ్దంలో దాదాపు రెట్టింపు అయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల సమయంలో "అచ్చే దిన్", "అభివృద్ధి" పేరుతో గొప్పలు చెప్పిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ నేడు ధరల పెరుగుదలపై ఒక్క మాట మాట్లాడటం లేదన్నారు.

అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు తగ్గినప్పుడు పెట్రోల్, డీజిల్ ధరలు ఎందుకు తగ్గడం లేదన్నారు. కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్ల రాయితీలు ఇచ్చే ప్రభుత్వాలకు ప్రజలకు సబ్సిడీలు ఇవ్వడం భారంగా ఎందుకు కనిపిస్తోందని, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోతే, మార్కెట్లో మాత్రం అధిక ధరలకు ఎవరు బాధ్యులు అని వారు ప్రశ్నించారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇవ్వలేని ప్రభుత్వాలు కనీసం ధరలను నియంత్రించడంలో పూర్తిగా విఫలమవుతున్నాయన్నారు. ప్రజల కొనుగోలు శక్తి పడిపోతుంటే ప్రభుత్వాలు ఎవరికి పాలన చేస్తున్నాయని, దేశ సంపద కొద్దిమందికే -- కష్టాలు కోట్లాది ప్రజలకా అని వారు ఏద్దేవా చేశారు. ఒకవైపు కొద్దిమంది కార్పొరేట్ సంస్థల సంపద లక్షల కోట్ల రూపాయల మేర పెరుగుతుంటే, మరోవైపు సాధారణ కుటుంబాలు నెలాఖరు ఖర్చులు తీర్చలేని పరిస్థితికి చేరుకున్నాయన్నారు . ఇది ప్రభుత్వాల కార్పొరేట్ అనుకూల విధానాల ఫలితమేనని వారు ఆరోపించారు.ఈ సందర్భంగా సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ మాట్లాడుతూ ప్రజల కష్టాలు పట్టించుకోకుండా ప్రచార ఆర్భాటాలకు, కార్పొరేట్ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని సీపీఐ హెచ్చరిస్తోందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే నియంత్రించాలని, పెట్రోల్, డీజిల్, ఎల్ పి జి గ్యాస్ ధరలను తగ్గించాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, రైతులకు గిట్టుబాటు ధరలు, వినియోగదారులకు సరసమైన ధరలు అందించాలని, విద్య, వైద్యం, విద్యుత్, రవాణా రంగాలలో ప్రజలపై పడుతున్న భారాన్ని తగ్గించాలని, నిల్వదారులు, కృత్రిమ కొరత సృష్టించే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం సిపిఐ కార్యవర్గం జిల్లా డి ఆర్ ఓ మాలతీ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. నిర్వహించిన ధర్నాలో ప్రజా నాట్యమండలి కళాకారులు ఆలపించిన గేయాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. సిపిఐ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువజనులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని ధరల పెరుగుదలపై ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు వెంటనే చర్యలు చేపట్టకపోతే సిపిఐ ఆధ్వర్యంలో మరింత ఉధృతమైన ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు జీ. దామోదర్ రెడ్డి, డీజీ. సాయిలు గౌడ్,తోటపల్లి శంకర్, హరినాథ్ రావు,కె. స్వామి, టి. సత్య ప్రసాద్, రచ్చ కిషన్,నిమ్మల నర్సింహా, యాదయ్య గౌడ్,కృష్ణ, లక్ష్మీ, ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. ధర్మేంద్ర, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పి. లక్ష్మణ్, మండల కార్యదర్శులు దర్శనం యాదగిరి, స్వామి,పి.శ్రీనివాస్, బాబు,నాగరాజు,నరేంద్ర ప్రసాద్, ఈశ్వర్,రాములు గౌడ్, ప్రజానాట్యమండలి అధ్యక్ష, కార్యదర్శులు ప్రమీల,వెంకటాచారి మహిళా సమాఖ్య అధ్యక్షురాలు హైమావతి గిరిజన సమాఖ్య స్వరూప జిల్లా కౌన్సిల్ సభ్యులు నర్సింహా రెడ్డి, మాధవి, రాంనారాయణ, నర్సింహ, మహాలక్ష్మి, బాపిరాజు, బాలరాజ్, జయచంద్ర, ఇస్తరి,దస్తగిరి, వెంకటరమణ, బషీర్,ఆన్వార్, మహేష్, అజీజ్, గిరిజ, మణెమ్మ, రమ, సదానంద్, నర్సింహారెడ్డి, బాబు జంగయ్య, అశోక్, వెంకటేష్‌లతో పాటు వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో విబి గ్రాంజీ చట్టాన్ని అమలు చేయొద్దు

**ఉపాధి కూలీల హక్కులను పరిరక్షించాలి**

**వివిధ ప్రజా సంఘాల డిమాండ్**

**పేదల సంక్షేమ పథకాలను హరించడమే బిజెపి, ఆర్ఎస్ఎస్ ల విధానం**

**రాష్ట్ర విద్యా కమిషన్ మాజీ చైర్మన్ ఆకునూరు మురళి**



సికింద్రాబాద్, జూన్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి): కూలీల పని హక్కులను కాలరాసే విబి గ్రామజీ చట్టాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ కొత్త చట్టాన్ని రూపొందించి, ఉపాధి కూలీల హక్కులను పరిరక్షించాలని వివిధ ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు బుధవారం సేవ్ నరేగా తెలంగాణ ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వి బి గ్రామ్ జీ చట్టాన్ని ఉప సంహరించుకోవాలని, గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా అమలు చేయాలని బ్యాండ్ చేస్తూ రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ సదస్సులో విశ్రాంత ఐఏఎస్, విద్యా కమిషన్ మాజీ చైర్మన్ , ఉపాధి హామీ పథకం మాజీ డైరెక్టర్ ఆకునూరు మురళి మాట్లాడుతూ బిజెపి ఆర్ఎస్ఎస్ లు పేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించే సంక్షేమ పథకాలను అమలు చేయడం సైతం జీర్ణించులేకపోతున్నారని అన్నారు. పేద ప్రజల చట్టాలను పథకాలను అరిస్తున్న బిజెపి ఆర్ఎస్ఎస్ విధానాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. పని హక్కులను కల్పించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయడం ప్రజాస్వామికమని నియంతృత పోకడలకు నిదర్శనం అని అన్నారు. వంద రోజులు పని కల్పించని వాడు 125 రోజులు పని కల్పిస్తామని కూలీలను వంచిస్తున్నారని ఆరోపించారు. పని హక్కులను కాల రాయడం రాజ్యాంగ వ్యతిరేక చర్య అని అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం రాష్ట్ర సామాజిక తనిఖీ విభాగం మాజీ డైరెక్టర్ సౌమ్య మాట్లాడుతూ కూలీల హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన గ్రామీణ చట్టాన్ని రద్దు చేసే వరకు ఐక్యంగా పోరాడాలని కోరారు. గ్రాంజీ చట్టం అమలుకు కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు లకు బదులు 60 శాతం మాత్రమే నిధులు ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వాలపై అదనపు భారాన్ని మోపడం తగదన్నారు. డి బిఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ మాట్లాడుతూ వి బి గ్రామ్ జీ చట్టాన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణ అసెంబ్లీ చేసిన తీర్మానానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంటూ తెలంగాణలో వి బీ గ్రామ్ జి చట్టాన్ని అమలు చేయద్దని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం పాత జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని బలోపేతం చేసి కూలీలకు సంవత్సరానికి 200 రోజుల పని దినాలను, కూలీలకు కనీస వేతనం రోజుకు 800 వందల రూపాయలు చెల్లిస్తూ కొత్త చట్టం రూపొందించాలని కోరారు. కూలీల హక్కులను హరించే విబి గ్రామజీ చట్టాన్ని రద్దు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమించాలని సదస్సు తీర్మానించింది.ఈ సమావేశంలో పీపుల్స్ మానిటరింగ్ రాష్ట్ర కన్వీనర్ శివలింగం, టీవీ వియు నాయకులు నర్సింలు, పద్మ, ప్రజా ఉద్యమాల జాతీయ వేదిక నాయకురాలు మీరా సంఘమిత్ర, సామాజిక కార్యకర్తలు డాక్టర్ ఉషా సీత లక్ష్మి,అఖిల్ సూర్య ,రైతు స్వరాజ వేదిక నాయకులు కన్నెగంటి రవి, హర్ష, కొండల్, దళిత బహుజన ఫ్రంట్ నాయకులు దుబాయ్ సంజీవ్, కల్పన, రాజేందర్, కిసాన్ మిత్ర కార్యకర్తలు రమాకాంత్, రాకేష్ పాల్గొన్నారు.

# ఓయూ నూతన విద్యార్థుల పీజీ అడ్మిషన్లకు సిద్ధం

**రూ.20లక్షలతో 'సి' హాస్టల్‌కు పునరుద్ధరణ**

**డబుల్ పీజీ విద్యార్థులకు హాస్టల్ వసతి నిరాకరణ**

**చీఫ్ వార్డెన్ శ్రీనివాస్ రావు**

సికింద్రాబాద్, జూన్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి): మరో రెండు నెలల్లో పీజీ ప్రవేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఉస్మానియా యూనివర్సిటీ నూతన విద్యార్థులకు స్వాగతం పలికేందుకు సిద్ధంగా ఉంది. క్యాంపస్‌కు వచ్చే నూతన ఆర్ట్స్ అండ్ సైన్స్ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతుల కల్పనపై వర్సిటీ ప్రత్యేక దృష్టి సారించింది. క్యాంపస్‌లోని హాస్టళ్లను విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు.

### రూ.20 లక్షలతో 'సి' హాస్టల్ పునరుద్ధరణ

చాలా కాలంగా నిరుపయోగంగా, మరమ్మతులకు గురైన చారిత్రాత్మక 'సి' హాస్టల్‌కు వర్సిటీ యంత్రాంగం మహర్దశ పట్టించింది. రూ.20 లక్షల ప్రత్యేక నిధులతో ఈ హాస్టల్‌ను పూర్తిగా పునరుద్ధరించి, సరికొత్తగా తీర్చిదిద్దారు. ఈ అకాడమిక్ ఇయర్ నుంచి ఈ హాస్టల్‌ను బీఈడీ, ఎంఈడీ, లా (న్యాయశాస్త్ర) విద్యార్థులకు కేటాయించనున్నట్లు అధికారులు వెల్లడించారు.

### డబుల్ పీజీ విద్యార్థులకు హాస్టల్ వసతికి నో ఛాన్స్



ఒకసారి పీజీ పూర్తి చేసి, మళ్లీ రెండో పీజీ (డబుల్ పీజీ) చేస్తున్న వారికి హాస్టల్ వసతి కల్పించడం లేదనీ, ముందుగా సింగిల్ పీజీ విద్యార్థుల ప్రవేశాలు పూర్తయ్యాక, స్కాలర్‌షిప్ అర్హత కలిగిన విద్యార్థులకు ఖాళీగా మిగిలిన సీట్లను మాత్రమే కేటాయిస్తామని చెప్పారు.

### 12 హాస్టళ్లు.. 4,370 మందికి వసతి

ఆర్ట్స్ అండ్ సైన్స్ విభాగాల విద్యార్థుల కోసం వర్సిటీ పరిధిలో మొత్తం 12 హాస్టళ్లను అధికారులు సిద్ధం చేశారు. ఈసారి మొత్తం 4,370 మంది విద్యార్థులకు ఈ వసతి గృహాల్లో చోటు కల్పించనున్నారు. దుందుభి, సెంటినరీ హాస్టళ్లు అత్యధికంగా ఈ రెండింటిలో 750 మంది చొప్పున విద్యార్థులు ఉంటారు.

బ్లాక్–3 హాస్టల్లో 700 మంది, బ్లాక్–1 హాస్టల్లో 450 మందికి వసతి. న్యూ గోదావరిలో 350 మంది, నిజాం బ్లాక్‌లో 250 మందికి వసతి. మంజీర, మానేరు, బీఈడీ: ఈ మూడు హాస్టళ్లలో 200 మంది చొప్పున.. ఈ–1, ఈ–2 బ్లాకులలో 150 మంది చొప్పున వసతి కల్పిస్తున్నారు. లేడీస్ హాస్టల్లో ని పీహెచ్‌డీ బ్లాక్ లో 70 మంది విద్యార్థులకు వసతి కేటాయించారు.

### 400 మంది సిబ్బంది విధుల నిర్వహణ

హాస్టళ్ల నిర్వహణ, మెరుగైన వసతుల కోసం సుమారు 400 మంది ఔట్‌సోర్సింగ్ కార్మికులు నిరంతరం శ్రమిస్తున్నారు. బాలికల హాస్టళ్లలో 100 మంది, బాలుర హాస్టళ్లలో 90 మంది పారిశుధ్య సిబ్బంది పనులను వేగవంతం చేశారు. పరిశుభ్రతకు పెద్దపీట వేస్తూ.. సుమారు రూ.1 లక్ష విలువైన శానిటైజేషన్ మెటీరియల్‌ను అందుబాటులో ఉంచారు. కొత్త అకడమిక్ ఇయర్ పిప్రారంభానికి ముందే పనులన్నీ పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.

### కార్మికుల శ్రమకు ప్రతిఫలం తక్కువే

అహర్నిశలు శ్రమించి హాస్టళ్లలో నిర్వహణ, వసతులు కల్పిస్తున్న తమకు శ్రమకు తగ్గ ప్రతిఫలం లభించడం లేదని పలువురు కార్మికులు వాపోతున్నారు. అధికారులు తమ పై దృష్టి సారించి, తమ శ్రమను గుర్తించాలని కోరారు. ఇటీవలి సుప్రీంకోర్టు నిబంధనలను అనుసరించి మినిమం వేజెస్ కల్పించాలని పలువురు ఔట్సోర్సింగ్ డైలీ వేజెస్ కార్మికులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

# సోషల్ మీడియా నుంచి వీధుల వరకు... ప్రపంచాన్ని కదిలిస్తున్న జెన్-జీ చైతన్యం

**గివ్ మీ జస్ట్ వన్ జనరేషన్ ఆఫ్ యూత్ అండ్ ఇట్స్ ఆల్ ట్రాన్స్ఫార్మ్ ద వోల్ వరల్డ్ అంటాడు లెనిన్.**


**యువత తలుచుకుంటే ప్రపంచాన్ని మార్చే శక్తి ఉంది.**

**భూపతి వెంకటేశ్వర్లు.**

**తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షులు**

యువత లేకుండా ఏ విప్లవం జరగబోదు. నేటి ప్రపంచ పరిస్థితులను చూస్తే మరింత సజీవంగా కనిపిస్తాయి. ఒకప్పుడు సమాజంలో మార్పు కోసం ఉద్యమాలు నెలల తరబడి, సంవత్సరాల తరబడి సన్నాహాలు చేసుకునేవి. ప్రజలను కూడగట్టడానికి సమావేశాలు, కరపత్రాలు, పత్రికలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రధాన సాధనాలుగా ఉండేవి. కానీ డిజిటల్ యుగంలో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. నేడు ఒక మొబైల్ ఫోన్, ఒక వీడియో, ఒక హ్యాష్‌ట్యాగ్, ఒక సోషల్ మీడియా పోస్టు లక్షలాది మంది యువతను కదిలించే శక్తిగా మారింది. ఈ కొత్త చైతన్యానికి ప్రతీకగా నిలిచిన తరమే "జెన్–జీ".

1997 నుంచి 2012 మధ్య జన్మించిన తరం జెన్–జీగా పిలువబడుతోంది. ఇంటర్నెట్, స్మార్ట్‌ఫోన్, సోషల్ మీడియా, కృత్రిమ మేధస్సు వంటి సాంకేతిక పరిజ్ఞానాల మధ్య పెరిగిన తొలి ప్రపంచ తరం వీరే. వీరు కేవలం సమాచార వినియోగదారులు మాత్రమే కాదు; సమాచార సృష్టికర్తలు కూడా. గత తరాల కంటే భిన్నంగా ప్రపంచాన్ని ఒకే వేదికగా చూస్తున్నారు. తమ గ్రామంలో జరిగిన సంఘటనను ప్రపంచంతో పంచుకుంటూనే, ప్రపంచంలో ఎక్కడ జరిగిన అన్యాయాన్నైనా తమ సమస్యగా స్వీకరిస్తున్నారు. నేటి యువతను అర్థం చేసుకోవాలంటే ముందుగా సోషల్ మీడియా పాత్రను అర్థం చేసుకోవాలి. ఒకప్పుడు వార్తలను ప్రభుత్వాలు, కార్పొరేట్ మీడియా సంస్థలు నియంత్రించేవి. కానీ నేడు పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. ప్రతి యువకుడు ఒక మీడియా కేంద్రంగా మారాడు. ఒక వీడియోను అప్‌లోడ్ చేస్తే అది క్షణాల్లో ఖండాలు దాటుతోంది. ఒక ట్వీట్ ప్రభుత్వాలను వివరణ ఇవ్వాల్సిన పరిస్థితికి నెడుతోంది. ఒక హ్యాష్‌ట్యాగ్ లక్షల మందిని ఒకే అంశం చుట్టూ సంఘటితం చేస్తోంది.



సామాజిక శాస్త్రవేత్తలు నేటి డిజిటల్ సమాచార వ్యవస్థను "కాక్‌రోచ్ సోషల్ మీడియా"గా అభివర్ణిస్తున్నారు. కాక్‌రోచ్‌ను పూర్తిగా నిర్మూలించడం ఎంత కష్టమో, సోషల్ మీడియాలో వ్యాపించే సమాచారాన్ని అడ్డుకోవడం కూడా అంతే కష్టం. ఒక ఖాతాను మూసివేస్తే మరో వంద ఖాతాలు పుడతాయి. ఒక వెబ్‌సైట్‌ను నిషేధిస్తే మరో వేదిక ద్వారా సమాచారం వ్యాపిస్తుంది. అందువల్ల ప్రభుత్వాలు, అధికార వర్గాలు, కార్పొరేట్ శక్తులు సమాచార ప్రవాహాన్ని పూర్తిగా నియంత్రించడం క్రమంగా అసాధ్యంగా మారుతోంది. ప్రపంచవ్యాప్తంగా జరిగిన అనేక ఉద్యమాలు దీనికి నిదర్శనం. వాతావరణ మార్పులపై యువత ఆందోళన ప్రపంచ రాజకీయాలనే ప్రభావితం చేసింది. స్వీడన్‌కు చెందిన విద్యార్థిని గ్రెటా థన్‌బర్గ్ ప్రారంభించిన నిరసన ఒక దేశ సరిహద్దుల్లోనే ఆగిపోలేదు. లక్షలాది మంది విద్యార్థులు "మా భవిష్యత్తును నాశనం చేసే హక్కు ఎవరికీ లేదు" అంటూ వీధుల్లోకి వచ్చారు. వాతావరణ సంక్షోభాన్ని ప్రపంచ రాజకీయ చర్చల కేంద్రాంశంగా మార్చడంలో యువత కీలక పాత్ర పోషించింది. అమెరికాలో జరిగిన బ్లాక్ లైవ్స్ మ్యాటర్ ఉద్యమం కూడా యువత శక్తిని ప్రపంచానికి చూపించింది. జాతి వివక్షకు వ్యతిరేకంగా ప్రారంభమైన ఈ ఉద్యమం కొన్ని రోజుల వ్యవధిలోనే అనేక దేశాలకు విస్తరించింది. సోషల్ మీడియా వేదికగా లక్షలాది మంది యువత ఐక్యతను ప్రదర్శించారు. హాంకాంగ్‌లో ప్రజాస్వామ్య హక్కుల కోసం జరిగిన పోరాటాలు, లాటిన్ అమెరికా దేశాల్లో విద్యార్థి ఉద్యమాలు, యూరప్‌లో వాతావరణ ఉద్యమాలు, ఆసియా దేశాల్లో ప్రజాస్వామ్య హక్కుల కోసం జరిగిన ఆందోళనలు అన్నీ జెన్–జీ తరంలోని చైతన్యాన్ని ప్రతిబింబిస్తున్నాయి.

అయితే జెన్–జీ ఉద్యమాల ప్రత్యేకత కేవలం సాంకేతిక పరిజ్ఞాన వినియోగంలోనే లేదు. నాయకత్వాన్ని చూసే విధానంలో నూ ఉంది. గతంలో ఉద్యమాలకు ఒక నాయకుడు, ఒక పార్టీ, ఒక సంస్థ ఉండేది. కానీ నేటి ఉద్యమాలు వికేంద్రీకృత స్వభావాన్ని సంతరించుకున్నాయి. ఒక నాయకుడిని అరెస్టు చేసినా ఉద్యమం ఆగిపోదు. ఒక సంస్థను నిషేధించినా చైతన్యం నిలిచిపోదు. వేలాది మంది యువత స్వతంత్రంగా స్పందిస్తూ ఉద్యమాలను ముందుకు తీసుకువెళ్తున్నారు. ఈ తరానికి కళ కూడా ఒక శక్తివంతమైన ఆయుధంగా మారింది. పాటలు, పోస్టర్లు, కార్టూన్లు, మీమ్స్, షార్ట్ వీడియోలు, డిజిటల్ ఆర్ట్, వీధి నాటకాలు ఉద్యమాల్లో భాగమవుతున్నాయి. ఒకప్పుడు ప్రజా నాటకాలు, జానపద కళారూపాలు గ్రామాలను చైతన్యపరిచినట్లే, నేడు రీల్స్, వీడియోలు, డిజిటల్ కళారూపాలు యువతను ప్రభావితం చేస్తున్నాయి. అయితే అసలు సూత్రం మారలేదు. ప్రజల జీవితాలను తాకిన కళ మాత్రమే సమాజంలో మార్పుకు దోహదపడుతుంది.

భారతదేశ యువత కూడా ఈ మార్పులను గమనించాల్సిన అవసరం ఉంది. ప్రపంచీకరణ, నిరుద్యోగం, విద్యా సంక్షోభం, పర్యావరణ విధ్వంసం, కుల వివక్ష, లింగ అసమానతలు వంటి సమస్యలు నేటి యువత ముందున్న సవాళ్లు. సోషల్ మీడియాలో స్పందించడం మాత్రమే కాకుండా ప్రజల మధ్యకు వెళ్లి సమస్యలను అర్థం చేసుకోవడం, సంఘటిత చర్యలకు ప్రాధాన్యం ఇవ్వడం కూడా అవసరం. డిజిటల్ ప్రపంచం ఉద్యమాలకు ఇంధనం అందించవచ్చు; కానీ శాశ్వత మార్పు మాత్రం ప్రజల మధ్య జరిగే చైతన్య ప్రక్రియ ద్వారానే సాధ్యమవుతుంది. నేటి ప్రపంచం కృత్రిమ మేధస్సు, డేటా ఆధారిత ఆర్థిక వ్యవస్థ, వాతావరణ సంక్షోభం, రాజకీయ అస్థిరత వంటి కొత్త సవాళ్లను ఎదుర్కొంటోంది. ఈ సవాళ్లను ఎదుర్కొనే తరమే జెన్–జీ. వారు కేవలం ఉద్యోగాల కోసం పోటీ పడే తరం కాదు. ప్రశ్నించే తరం. అన్యాయాన్ని ఎదిరించే తరం. సమానత్వాన్ని కోరుకునే తరం. భిన్నత్వాన్ని గౌరవించే తరం. సాంకేతిక పరిజ్ఞానాన్ని సామాజిక మార్పు కోసం వినియోగించే తరం. ప్రపంచ చరిత్రలో ప్రతి యుగానికి ఒక ప్రత్యేక తరం ఉంటుంది. స్వాతంత్ర్య పోరాటాలకు ఒక తరం నాయకత్వం వహించింది. కార్మిక ఉద్యమాలకు మరో తరం దారిచూపింది. నేడు డిజిటల్ యుగంలో సామాజిక న్యాయం, పర్యావరణ పరిరక్షణ, ప్రజాస్వామ్య హక్కులు, మానవ సమానత్వం కోసం ముందుకు వస్తున్న తరం జెన్–జీ. ఈ తరం కేవలం భవిష్యత్తు పౌరులు కాదు; నేటి ప్రపంచాన్ని పునర్నిర్మిస్తున్న సామాజిక శక్తి. అందుకే లెనిన్ చెప్పిన మాటలు మరోసారి గుర్తుకు వస్తాయి. యువతను కదిలించగలిగితే సమాజాన్ని కదిలించవచ్చు. యువత చైతన్యవంతమైతే దేశం చైతన్యవంతమవుతుంది. ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తున్న జెన్–జీ ఉద్యమాలు అదే సత్యాన్ని మరోసారి రుజువు చేస్తున్నాయి.





## ఆర్. కృష్ణయ్య నివాసంలో వంగవీటి ఆశాకిరణ్‌కు ఘన సత్కారం

హైదరాబాద్, జూన్ 10 (వాయిస్ టుడే): రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య స్వగృహంలో వంగవీటి ఆశాకిరణ్ కు ఘన సత్కారం జరిగింది. కుటుంబ సభ్యులు ఆమెను ఆత్మీయంగా ఆహ్వానించి, ఇంటి ఆడపడుచులా ఆదరించి సత్కరించారు. ఈ సందర్భంగా భవిష్యత్తు రాజకీయ పరిణామాలు, సామాజిక అంశాలు, ప్రజా సమస్యలపై సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. సమావేశంలో నేషనల్ బీసీ కన్వీనర్ కొండ దేవయ్య పటేల్ కూడా పాల్గొని పలు కీలక అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. అలాగే ఈ శుభసందర్భంలో ఆశాకిరణ్ అభిమాని కొనుగోలు చేసిన నూతన కారును ఆమె చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఆశాకిరణ్ ఆ కారును తొలిసారిగా నడపడంతో కార్యక్రమం మరింత ప్రత్యేకంగా నిలిచింది. ఈ సందర్భంగా అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తూ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మీయత, పరస్పర గౌరవం, రాజకీయ చర్చలతో కూడిన ఈ సమావేశం ప్రత్యేక ప్రాధాన్యతను

# భువనగిరి పార్లమెంటును దేశంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతా ..

**భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**

**భువనగిరి ఎంపీ గా గెలిచి 2 సంవత్సరాలు పూర్తి చేసుకున్న చామల కిరణ్ కుమార్ రెడ్డి**

**భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం నడిపిస్తూ దేశం రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు**

**భువనగిరి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ అతహర్**

(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి.. జూన్ 10 ):– భువనగిరి పార్లమెంట్ సభ్యులుగా గెలిచిన మొదటి సంవత్సరం లోనే పార్లమెంట్ లో మొత్తం భారత దేశంలోనే 100% హాజరుతో నెంబర్ వన్ ఎంపి గా నిలిచిన ఘనత ఆయనకే దక్కింది అని చెప్పవచ్చును. బోనగిరి ఎంపీగా విజయం సాధించి రెండేళ్లు పూర్తి చేసుకున్న ఈ సందర్భంగా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి " వాయిస్ టుడే " యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మండవ శ్రీశైలం తో" మాట్లాడుతూ.. యాదాద్రి భువనగిరి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తూ దేశంలో రాష్ట్రంలో నెంబర్ వన్ పార్లమెంట్ గా తీర్చిదిద్దేందుకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందజేస్తానని.. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు.. నాయకులు.. అభిమానులు.. నాపై ఉన్న అభిమానంతో నాకు సహకరిస్తున్నందుకు వారికి మరొకసారి కృతజ్ఞతలు తెలియజేశారు. కరోనా కంటే ముందు భువనగిరి కి మొత్తం 4 సార్లు వచ్చే పుష్పుల్ ట్రైన్ కరోనా సమయం నుండి కేవలం 2 సార్లే వస్తుందని దానిని 4 సార్లు వచ్చే విధంగా చేయాలని ప్రయాణికుల విన్నపంతో ఎంపీ రైల్వే శాఖ వారితో మాట్లాడి 2024 నవంబర్ నుండి పుష్పుల్ ట్రైన్ భువనగిరి కి 4 సార్లు వచ్చే విధంగా చేసిన ఘనత ఆయనకే దక్కింది.ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న ఘట్కేసర్ శీ యాదాద్రి వరకు ఎం ఎం టి ఎస్ రైలు సమస్యపై పార్లమెంట్ లో కొట్లాడి పూర్తి బడ్జెట్ 412 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వమే భరించే విధంగా ఒప్పించి మొదటి విడతలో 100 కొట్లు మంజూరు చేపించి ఎంఎంటీఎస్ లైన్ పనులు ప్రాంభింపచేశారు. భువనగిరి – ముత్తిరెడ్డి గూడెం వద్ద ఎన్నో ఏళ్ల సమస్య రైల్వే అండర్ బ్రిడ్జ్ మంజూరు చేపించారు. నేషనల్ హైవె 163 ( హైదరాబాద్ – వరంగల్ ) పై ప్రమాదాలకు నిలయం అయిన కొండమడుగు ఎక్స్ రోడ్, ఎయిమ్స్ హాస్పిటల్, భువనగిరి పట్టణం సింగన్నగూడెం ఎక్స్ రోడ్ వద్ద అండర్ పాస్ మంజూరు చేపించి కొండమడుగు ఎక్స్ రోడ్డువద్ద పనులు ప్రారంభమై వేగవంతగా నడుస్తున్నాయి. ఎయిమ్స్, సింగన్నగూడెం వద్ద త్వరలో పనులు ప్రారంభం అయ్యే విధంగా ముందుకు సాగుతున్న ఎంపీ కృషి గణనీయం.



అదేవిధంగా జాతీయ రహదారి 65 ( హైదరాబాద్ – విజయవాడ ) పై ప్రమాదాలు జరిగే ప్రదేశాలు చౌటుప్పల్ లో వలిగొండ ఎక్స్ రోడ్, చిట్యాల లో భువనగిరి ఎక్స్ రోడ్ వద్ద అండర్ పాస్ లు మంజూరు చేపించడంలో చామల కృషి ఎంతో ఉందని చెప్పవచ్చును.కేంద్ర పథకాలైన అమృత్ స్కీం, నగర్ సుందరీకరణ్ ద్వారా కోట్ల రూపాయలు భువనగిరి పార్లమెంట్ కి తీసుకువచ్చారు. ప్రతీ వారం క్యాంపు కార్యాలయం లో ప్రజలతో ముఖా –ముఖి కార్యక్రమం ఏర్పాటు చేసి అప్పటికప్పుడే అధికారులతో మాట్లాడి ప్రజల సమస్యల పరిస్కారం కొరకు కృషి చేస్తున్నారన్నారు.ఎంపీ నిధులతో ప్రభుత్వ పాఠశాల భవనాలు, కమ్యూనిటీ హాల్ లు, బస్ స్టాప్ లు నిర్మాణం చేస్తున్నారు. సి ఎస్ ఆర్ నిధులతో ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలలో వాటర్ ఫిల్టర్ లు ఏర్పాట్లు..తన పార్లమెంట్ కాకుండా కేంద్రం నుండి మొత్తం తెలంగాణ రాష్ట్రానికి రావలసిన నిధుల కొరకు పార్లమెంట్ లో గళమెత్తి కొట్లాడి నిధులు రాబట్టిన ఘనత ఆయనకే దక్కిందని చెప్పవచ్చు.పార్లమెంట్లో రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, మహిళల సమస్యలపై పోరాటం చేస్తూ సమస్యల పరిష్కారం కృషి చేశారు.ఇంకా మిగిలిన 3 సంవత్సరాలలో పార్లమెంటులో కొట్లాడి ఇంకా మరిన్ని నిధులు తెచ్చి భువనగిరి పార్లమెంట్ ను అభివృద్ధి పదంలో నడిపిస్తూ.. దేశం..రాష్ట్రం లోనే ముందంజలో ఉండాలని ప్రజలు నమ్మకంతో,మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజాపాలన లక్ష్యం

**భువనగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్ల పల్లి శ్రీవాణి రవికుమార్**

(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో..ఇండియన్ క్రానికల్... జూన్ 10):– ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక – 99 రోజుల కార్యాచరణలో భాగంగా భువనగిరి పట్టణంలో నిర్వహించిన 35 వార్డు సభలో మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, మున్సిపల్ కమిషనర్,చంద్ర ప్రకాష్ రెడ్డి పట్టణ సీఐ సురేష్ పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ శ్రీవాణి రవికుమార్ మాట్లాడుతూ,వార్డు స్థాయిలో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించడమే ప్రజాపాలన ప్రధాన ఉద్దేశమన్నారు. ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో అభయ హస్తం 6 గ్యారంటీలను గడప గడపకు చేర్చుతున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు అందిస్తామని హామీ ఇచ్చారు. అన్ని విధాలుగా పట్టణాభివృద్ధికి కృషి చేస్తామని త్రాగునీటికి ఇబ్బంది లేకుండా వార్డులలో బోర్లు వేయించామని, పట్టణ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తామని పేర్కొన్నారు, అదే విధంగా..ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించుకొని వాహనాలు నడపాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ చంద్ర ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, పట్టణంలో పారిశుద్ధ్యం, తాగునీరు,డ్రైనేజీ సమస్యలను ప్రాధాన్యతగా పరిష్కరిస్తామని,సాలిడ్ వేస్ట్ మేనేజిమెంట్ రూల్స్–2026, జల్ సంచయ్ క్రింద ఇంకుడు గుంతల నిర్మాణం, వర్షాకాల సంసిద్ధతపై ప్రతి ఇంటికీ అవగా అవగాహన కల్పిస్తున్నామన్నారు పట్టణ సీఐ రమేష్ మాట్లాడుతూ, ఎరైవు ఎలైవ్ ' రోడ్డు భద్రతా కార్యక్రమంలో భాగంగా హెల్మెట్ ధరించడం,సీట్ బెల్ట్ పెట్టుకోవడం,మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలని, మైనర్లు వాహనాలు నడపడం నేరమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ తంగళ్ళ పల్లి రవికుమార్ దేవరకొండ జనార్దన్,షరీఫ్ హ మీద్ జహంగీర్, మున్సిపల్ అధికారులు, పోలీస్ శాఖ సిబ్బంది, వార్డు అధికారులు, కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మోడీ చేపడుతున్న కార్యక్రమాలు విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు

సికింద్రాబాద్, జూన్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రధాని మోదీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలన్నీ విజయవంతం కావాలని కోరుకుంటూ కంటెస్టెడ్ కార్పొరేటర్ మేకల కీర్తిహర్షకిరణ్ ఆధ్వర్యంలో మధురానగర్ కాలనీలోని శ్రీ శ్రీ బంగారు మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేకల కీర్తిహర్షకిరణ్ మాట్లాడుతూ భారతదేశాన్ని 'విశ్వగురువు' దిశగా నడిపిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజయవంతంగా 12 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్నారని, భారతదేశంలో మరో చరిత్ర సృష్టించారని, ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి తో పాటు ముఖ్య నాయకులు సాయ దత్తు, హన్మంతు ముదిరాజ్, రాజు సాగర్, వనమాల శ్రీనివాస్, శ్యామ్ రాజ్, సతీష్ నేత, భిక్షపతి, బాలయ్య, నాగరాణి పాల్గొన్నారు.



## ఫీజుల పేరుతో దోపిడీని అరికట్టాలి

**బీసీ సామాజిక వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రామకృష్ణ**

సికింద్రాబాద్, జూన్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రైవేట్ విద్యా సంస్థలు అధిక ఫీజులతో విద్యార్థుల తల్లిదండ్రులను పీల్చి పిప్పి చేస్తున్నాయని, ఈ ఫీజుల దోపిడీని అరికట్టి పేద విద్యార్థులకు ప్రభుత్వం న్యాయం చేయాలని బీసీ సామాజిక వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కాంపాటి రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ప్రైవేటు విద్యాసంస్థల దోపిడిని ప్రభుత్వం తక్షణమే అడ్డుకోవాలన్నారు. కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు లక్షల్లో ఫీజులను వసూలు చేస్తున్నారని, అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, తద్వారా పేద మధ్య తరగతి విద్యార్థులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. ప్రతి ప్రైవేట్ విద్యాసంస్థల్లో నామినల్ ఫీజులను మాత్రమే వసూలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఒక చట్టం తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఫీజు రీయింబర్స్మెంట్ పేరుతో ప్రభుత్వం విద్యార్థులను అయోమయానికి గురిచేస్తుంద న్నారు. బీసీ విద్యార్థులకు రావలసిన ఫీజు రీయింబర్స్మెంట్ను బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్మెంట్ను సకాలంలో విడుదల చేయకపోవడం వల్ల పేద విద్యార్థులు ఎన్నో అవస్థలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్మెంట్ను సకాలంలో విడుదల చేయకపోవడం అంటే పేద విద్యార్థులను విద్యకు దూరం చేయడమేనన్నారు.

VOICE OF PRAJALU వాయిస్ ఆఫ్ ప్రజలు
హైదరాబాద్
గురువారం 11 జూన్ 2026

## మహిళా నాయకులను అణచివేయడం బీజేపీ ద్వంద్వ వైఖరికి నిదర్శనం

### మిద్దెల జితేందర్

### మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ ప్రజాస్వామ్యానికి పెద్ద దెబ్బ



హైదరాబాద్, జూన్ 11 (వాయిస్ టుడే) : మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల సందర్భంగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ దేశ ప్రజాస్వామ్యానికి పెద్ద దెబ్బ అని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ తీవ్రంగా ఖండించారు. జితేందర్ మాట్లాడుతూ, గాంధేయ సిద్ధాంతాలను నమ్ముకుని దేశవ్యాప్తంగా బడుగు, బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీ, గిరిజనులు, మహిళల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న మీనాక్షి నటరాజన్ వంటి నాయకురాలిని రాజకీయంగా అణచివేసేందుకు బీజేపీ కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. 2009 నుంచి 2014 వరకు మధ్యప్రదేశ్ నుంచి పార్లమెంట్ సభ్యురాలిగా సేవలందించిన మీనాక్షి నటరాజన్ ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేశారని, అలాంటి నాయకురాలిని లక్ష్యంగా చేసుకోవడం బీజేపీ అసహన రాజకీయాలకు నిదర్శనమని పేర్కొన్నారు. మహిళా సాధికారత గురించి గొప్పలు చెప్పుకునే బీజేపీ, మహిళా నాయకులు రాజకీయంగా ఎదిగితే వారిని బెదిరించడం, అడ్డంకులు సృష్టించడం, ప్రజాస్వామ్య హక్కులను హరించడం వంటి చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు.

దేశంలో ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నప్పటికీ, ఇతర రాష్ట్రాల్లో ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలను అస్థిరపరచడం, ప్రజాప్రతినిధులను ప్రలోభాలకు గురిచేయడం, రాజ్యాంగ సంస్థలను రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాదకర సంకేతమని ఆయన హెచ్చరించారు. మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో బీజేపీకి రెండు స్థానాలు గెలిచే అవకాశం ఉన్నప్పటికీ, అధికార అహంకారంతో అదనపు అభ్యర్థులను బరిలో దింపడం ద్వారా ప్రజాస్వామ్య విలువలను అవమానించే ప్రయత్నం జరుగుతోందని మిద్దెల జితేందర్ ఆరోపించారు. రాజకీయ ప్రత్యర్థులను ఎన్నికల ప్రక్రియ నుంచే దూరం చేయాలనే ధోరణి ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు స్వేచ్ఛగా, పారదర్శకంగా జరగాల్సిన అవసరం ఉందని, ప్రతిపక్ష స్వరాలను అణచివేయడం దేశ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహిస్తున్నామని చెప్పుకుంటూనే మహిళా నేతలను రాజకీయంగా లక్ష్యంగా చేసుకోవడం బీజేపీ అసలు వైఖరిని బయటపెడుతోందన్నారు. దేశ రాజ్యాంగం, ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీతో పాటు సేవాదళ్ దేశవ్యాప్తంగా ప్రజలతో కలిసి పోరాటం కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య సంస్థల స్వతంత్రతను కాపాడటం ప్రతి రాజకీయ పార్టీ, ప్రతి పౌరుడి బాధ్యత అని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## ఎన్‌సీసీ తెలంగాణ ప్రాంతీయ ఛైర్మన్‌గా రేవ్. డా. అనిల్ కిరణ్ కుమార్



నాచారం (వాయిస్ టుడే):నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ (ఎన్‌సీసీ) తెలంగాణ ప్రాంతీయ ఛైర్మన్‌గా రేవ్. డా. అనిల్ కిరణ్ కుమార్‌ను నియమించినట్లు రాష్ట్ర కమిటీ ప్రకటించింది. రాష్ట్ర అధ్యక్షులు బిషప్ మద్దెల సంజయ్ ఆనంద్, ప్రధాన కార్యదర్శి బిషప్ బక్క ఎలియా సమక్షంలో నియామకాన్ని అధికారికంగా వెల్లడించారు. క్రైస్తవ సమాజ అభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాలు, సంఘాల ఐక్యత కోసం చేసిన సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అనిల్ కిరణ్ కుమార్‌కు పలువురు నాయకులు, పాస్టర్లు శుభాకాంక్షలు తెలిపారు.

## రజక మైనర్ బాలికపై అత్యాచారాన్ని ప్రయత్నం చేసిన గౌస్ పాషాను చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలి

### తెలంగాణ రజక ఉద్యమ నేత సంకెట పోశెట్టి



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే జూన్ 10: ఖమ్మం నగరంలోని రాపర్తి నగర్ జి ఫ్రైడే అపార్ట్మెంట్ లో వాచ్మెన్ గా పనిచేస్తున్న చాకలి వృత్తి ధారుడైన రేగల రమేశ్ పార్వతుల కుమార్తె 12.సంవత్సరములు, మైనర్ బాలికపై అదే అపార్ట్మెంట్ చెందిన గౌస్ పాషా 47. సం.అత్యాచారానికి, పాల్బడి నందుకు ఆ బాలిక కేకలు వేయడంతో, తన చేసిన అత్య చారం బయట పడుతుందన్న, భయంతో ఆ బాలికను 3అంతస్తుల మెడనుండి కిందకు నెట్టి హత్య ప్రయత్నం చేసిన గౌస్ పాషా ను తక్షణమే శిక్ష పడేటట్లు పోక్సో, మరియు మర్డర్ కేసు నమోదు చేసి చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకోవాలని, అదే విధంగా ఆ బాలిక కుటుంబానికి అన్ని విధాలుగా ప్రభుత్వమాదుకొని, న్యాయం చేయాలని, తెలంగాణ రజక ఉద్యమ వేదిక రాష్ట్ర కన్వీనర్ సుంకేట పో శెట్టి డిమాండ్ చేశారు. లేని ఎడల బాలిక కుటుంబానికి న్యాయం జరిగే వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని ఆయన అన్నారు. ఇలాంటి దుర్మార్గుల నుండి రజకుల కు న్యాయం జరగటానికోసం, వెంబడే రజకుల కోసం రజక రక్షణ చట్టం అమలు చేయాలని ఆయన అన్నారు.

## కడెం మండలంలోని లింగాపూర్‌లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే జూన్ 10 : డీసీసీ అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు, నిర్మల్ జిల్లా కడెం మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన లింగంపెల్లి లక్ష్మికి రూ.20,500 మరియు భూక్యా రాంజీ నాయక్‌కు రూ.20,500 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) చెక్కులను కాంగ్రెస్ పార్టీ కడెం మండల అధ్యక్షుడు బొడ్డు గంగన్న అందజేశారు. ఈ సందర్భంగా బొడ్డు గంగన్న మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉన్న ప్రజా ప్రభుత్వమని అన్నారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.

# ప్రజాసేవే లక్ష్యం.. జనసేనలో చేరిన మాజీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు

### "ఆరోగ్యం, విద్య, ఉపాధి రంగాల్లో ప్రజల సమస్యల పరిష్కారమే నా ప్రధాన అజెండా"

### -- డాక్టర్ గడల శ్రీనివాసరావు



సోమాజిగూడ, హైదరాబాద్, జూన్ 10 (వాయిస్ టుడే): ప్రజాసేవను మరింత విస్తృత స్థాయిలో కొనసాగించాలనే సంకల్పంతోనే జనసేన పార్టీలో చేరినట్లు మాజీ తెలంగాణ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి రాజకీయ వేదిక అత్యంత సమర్థవంతమైన మార్గమని భావించినందున జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పనిచేయాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ వైద్యశాఖలో వివిధ హోదాల్లో పనిచేసిన అనుభవంతో ప్రజల ఆరోగ్య సమస్యలను దగ్గర నుంచి పరిశీలించే అవకాశం లభించిందన్నారు. ముఖ్యంగా కరోనా మహమ్మారి సమయంలో తెలంగాణ హెల్త్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజల కష్టసుఖాలను ప్రత్యక్షంగా చూశానని తెలిపారు. ఆ సమయంలో వైద్య సేవల లోపాలు, ఆరోగ్య మౌలిక వసతుల అవసరం, పేద ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులు, యువతలో పెరుగుతున్న నిరుద్యోగం, విద్యా రంగంలోని సవాళ్లు తనకు స్పష్టంగా అర్థమయ్యాయని పేర్కొన్నారు.

ప్రజల సంక్షేమం కోసం కేవలం ప్రభుత్వ ఉద్యోగిగా సేవలందించడం కంటే రాజకీయాల ద్వారా మరింత విస్తృత స్థాయిలో పనిచేసే అవకాశం ఉంటుందని భావించినట్లు ఆయన చెప్పారు. పేదలకు నాణ్యమైన ఉచిత వైద్యం, అందరికీ అందుబాటులో ఉండే విద్య, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవల బలోపేతం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు వెల్లడించారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు, పారదర్శక రాజకీయాలకు కట్టుబడి ఉన్న పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అవలంబిస్తున్న ప్రజా కేంద్రిత విధానాలు తనను ఆకర్షించాయని ఆయన తెలిపారు. దేశంలో రాజకీయాలు ప్రజాసేవకు నిజమైన వేదికగా మారాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయ పార్టీలు పరస్పరం విభేదాలు కలిగి ఉండటం సహజమే అయినప్పటికీ, ప్రజా ప్రయోజనాల విషయంలో అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో ఆరోగ్యం, విద్య, ఉపాధి రంగాల్లో ప్రజల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడంలో చురుకైన పాత్ర పోషిస్తానని, తన అనుభవాన్ని జనసేన పార్టీ బలోపేతానికి వినియోగిస్తానని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే పారదర్శక రాజకీయాలే దేశ భవిష్యత్తుకు అవసరమని, సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బండి నరేష్, వేముల మహేష్, బైరప్పగు సాంబశివుడు, మిరియాల రామకృష్ణ, సురేష్ రెడ్డి, వినయ్, వినోద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## 102 సార్లు రక్తదానం చేసి ఎంతో మంది ప్రాణాలు కాపాడిన ప్రవీణ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే జూన్ 10: ఆయన స్వచ్ఛందంగా ప్రాణాలను కాపాడడానికి చేసిన ఈ సేవ నిజంగా అద్భుతం..కృత్రిమంగా రక్తాన్ని తయారు చేయడం సాధ్యం కాదు.కాబట్టి, స్వచ్ఛందంగా రక్తదానం చేస్తూ ఎంతోమంది జీవితాలను నిలబెడుతున్నాడు నిర్మల్ జిల్లా వాసి గంగి శెట్టి ప్రవీణ్ కుమార్ ఈరోజు అతని సతీమణి గంగిశెట్టి మమత పుట్టిన రోజు వేడుకలో భాగంగా తనకు అద్భుతమైన బహుమతి ఇచ్చాడు..నిర్మల్ స్వప్న హాస్పిటల్ లో అత్యవసరంగా గంగారం అనే పేసెంట్ కు ాంరక్తం కావాలి అని అనగానే వెంటనే స్పందించి వెళ్ళి రక్తదానం చేసి మానవత్వం చాటుకున్నాడు. వారి సేవను గుర్తిస్తూ డాక్టర్ల బృందం వైద్యుల బృందం ఆయన సేవని గుర్తిస్తూ ప్రత్యేకంగా అభినందించారు.

## తెలంగాణ వ్యాప్తంగా వెంటనే(రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్) విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలి

### బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంబడి చంద్రశేఖర్



నిర్మల్ జిల్లా (వాయిస్ టుడే) జూన్ 10: నిర్మల్ జిల్లా వ్యాప్తంగా పుట్టగొడుగుల్లా వెలుస్తున్నా ప్రైవేట్ విద్యాసంస్థలపై మరియు ప్రైవేట్ విద్య సంస్థలు వసూలు చేస్తున్న అదిక ఫీజులను అరికట్టడానికి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలి. అటు ప్రభుత్వనికి జిల్లా కలెక్టర్‌కి విజ్ఞప్తి చేసిన బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంబడి చంద్రశేఖర్.

2009లో అప్పటి కేంద్రంలో ఉన్నటువంటి మన్మోహన్ సింగ్ ప్రభుత్వము పార్లమెంట్ ఉభయ సభల సాక్షిగా దేశంలో ఉన్నటువంటి నిరుపేద విద్యార్థులు ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఉచితంగా చదువుకోవడానికి ఈ విద్య హక్కు చట్టాన్ని తీసుకువచ్చిన అది ఇప్పటివరకు కూడా తెలంగాణ రాష్ట్రంలో అమలు కావడం లేదని నిర్మల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంబడి చంద్రశేఖర్ అన్నారు బుధవారం ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ సాక్షాత్తు ముఖ్యమంత్రి వద్దనే ఉంది కాబట్టి వెంటనే విద్య హక్కు చట్టాన్ని తెలంగాణలో అమలు చేయాలని చెప్పి ఆయన అన్నారు మరోవైపు నిర్మల్ జిల్లాలో పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాటువంటి ప్రైవేట్ విద్యా సంస్థలకు వ్యవహారంపై జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి నిరుపేదల వద్ద నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాల గుర్తింపును వెంటనే రద్దు చేసే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని చెప్పి ఆయన అన్నారు.

# యువత జీవితాలను మింగేస్తున్న మద్యం సీసాలు

### దొబ్బల ప్రవీణ్ కుమార్

### భీమ్ ఆర్మీ జిల్లా అద్యక్షులు రాజన్న సిరిసిల్ల



కోనరావుపేట, (వాయిస్ టుడే): ఒకప్పుడు మద్యపానం కొద్దిమందికే పరిమితమై ఉండేది...నేడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది... వీధికో మద్యం దుకాణం ... కొందరికి అది ఫ్యాషన్... మరికొందరికి హోదా... ఇంకొందరికి బాధల నుంచి ఉపశమనం...కానీ చివరికి అది మిగిల్చేది నష్టం, నిరాశ, పశ్చాత్తాపమే.మొదట సరదాగా మొదలైన అలవాటు క్రమంగా మనిషిని తన ఆధీనంలోకి తీసుకుంటుంది...సంపాదనను కరిగిస్తుంది...ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. కుటుంబ బంధాలను బలహీనపరుస్తుంది. చివరికి వ్యక్తిత్వాన్ని, గౌరవాన్ని, భవిష్యత్తును కూడా ప్రశ్నార్థకంగా మారుస్తుంది..

#### మద్యం దుకాణాలు ముందు ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే బాగుంటది ఏమో

నన్ను కొనుగోలు చేసినందుకు ధన్యవాదాలు...నేను మీ సంపాదనను కొద్దికొద్దిగా ఖాళీ చేస్తాను...మీ పిల్లల భవిష్యత్తుపై భారమవుతాను... మీ కుటుంబంలో కన్నీళ్లకు కారణమవుతాను...మీ ఆరోగ్యాన్ని క్షీణింపజేస్తాను. చివరికి మీ జీవితాన్ని నాశనం చేస్తాను...ఇలా కనిపిస్తే కనీసం ఆలోచిస్తారేమో...

#### అవసరాలకు లేని డబ్బు .. అలవాటుకు వస్తుంది....

పెగ్‌తో ప్రారంభమయ్యే పరిచయాలు ప్రమాదం... నిజమైన స్నేహితుడు చెడు అలవాట్ల వైపు నడిపించడు. ఇంటి ఖర్చులు, పిల్లల చదువు, వైద్య అవసరాలు, భవిష్యత్ పొదుపులు వీటి విషయంలో డబ్బు సరిపోవడం లేదని చాలామంది బాధపడుతుంటారు...కానీ ఫ్రెండ్స్ తో మద్యం కొనుగోలు చేసే సమయంలో మాత్రం ఆ లెక్కలన్నీ మారుతాయ్... టెన్షన్ ఎక్కువగా ఉంది .. సమస్యలు వెంటాడుతున్నాయి .. మనసు ప్రశాంతంగా లేదు అంటూ కారణాలు చెబుతారు...కానీ మద్యం సేవించిన తర్వాత అప్పులు తీరిపోవు...బిల్లులు మాయమవ్వవు..బాధ్యతలు తగ్గిపోవు. సమస్యలకు తోడు కొత్త ఇబ్బందులు మాత్రమే చేరతాయి....

#### విజయానికి మత్తు కాదు ... లక్ష్యం కావాలి

ప్రపంచంలో గొప్ప విజయాలు సాధించిన వ్యక్తులు తమ జీవితాలను మత్తు చుట్టూ కాదు...లక్ష్యాల చుట్టూ నిర్మించుకున్నారు... వారి ఎదుగుదలకు కారణం క్రమశిక్షణ, కృషి, పట్టుదల, స్పష్టమైన దిశ. అందుకే ప్రతి అలవాటు భవిష్యత్ తరాలకు ఒక సందేశంగా మారాలి. మీ పిల్లలు మీ గురించి గర్వపడాలా? జాలిపడాలా? మీ జీవిత భాగస్వామి మీపై నమ్మకం ఉంచాలా? మీ తల్లిదండ్రులు మీ విజయాన్ని చూసి ఆనందించాలా? ఈ ప్రశ్నలకు సమాధానం మీ చేతుల్లోనే ఉంది. నిజమైన ఆనందం మద్యం మత్తులో కాదు ... కుటుంబ సభ్యుల చిరునవ్వులో ఉంటుంది... కుటుంబానికి, సమాజానికి, రాబోయే తరాలకు ఆదర్శంగా నిలిచే మార్గాన్ని ఎంచుకోండి....

#### మార్పు అసాధ్యం కాదు ... సంకల్పమే మార్గం

ఏ వ్యసనమైనా బలపడితే దాన్ని విడిచిపెట్టడం కష్టంగా అనిపిస్తుంది...కానీ దృఢ సంకల్పం ముందు ఏ అలవాటూ శాశ్వతం కాదు... సమస్యను గుర్తించడం మొదటి అడుగు. నియంత్రించడం రెండో అడుగు. పూర్తిగా దూరం కావడం నిజమైన విజయం... ఖాళీ సమయాల్లోనే చాలా మంది చెడు అలవాట్లకు బానిసలవుతుంటారు. అందుకే సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. వ్యాయామం చేయాలి... పుస్తకాలు చదవాలి... కుటుంబ సభ్యులతో సమయం గడపాలి... కొత్త నైపుణ్యాలు నేర్చుకోవాలి... లక్ష్యాల సాధనకు శ్రమించాలి. మద్యం పతనం వైపు నడిపిస్తే, ఆరోగ్యకరమైన జీవనశైలి ఆత్మవిశ్వాసంతో ముందుకు తీసుకెళ్తుంది....

#### మద్యపానం నిషేధంపై గ్రామపంచాయతీలు ఏకం అవ్వాలి

గల్లి గల్లీలో మద్యం దుకాణాలు ..వాటి బారిన పడినా యువతను తిరిగి తమ జీవితాలపై దృష్టి సారించాలి అంటేగ్రామ పంచాయతీలు ఏకం అయ్యి... మద్యపానం నిషేధం విధించలి...ఇందులో ముఖ్యంగా మహిళల సంఘాలు సంఘటితం అయ్యి ...నిషేధం విధించలే ముందు ఉండాలి... ఈ కట్టడి చేస్తానే తప్ప మత్తుకు బానిస అవుతున్న యువతలో మార్పు చేయలేం....

#### ప్రభుత్వాలు ఆదాయం కన్నా పౌరుల జీవితమే ముఖ్యమని భావించాలి

రాష్ట్ర ప్రభుత్వం విచ్చలవిడిగా మద్యం దుకాణాలను ఏర్పాటుకు అనుమతి ఇస్తూ ఆదాయమే ధ్యేయంగా మద్యపానంపై ఎక్కువ దృష్టి పెడుతున్నాయి ఇది భవిష్యత్ తరానికి చాలా ప్రమాదం ...దీని బారిన పడిన యువత దేశ భవిష్యత్తును ఎలా నిర్మిస్తారు అనే విషయాన్ని గ్రహించకపోవడం పొరపాటు... ఆదాయానికి మించిన ముఖ్యమైన విషయం ఆరోగ్యకరమైన పౌరుల జీవితం అని తెలియదా.. నేటి బాలలే రేపటి పౌరులు రేపటి పౌరులు ఈ దేశ నిర్మాతలు అన్న విషయాన్ని ప్రభుత్వాలు గమనించాలి...

అనుభవించ కుండా .. గుణపాఠం లేదు...ఎదుటి వారి గుణపాఠాలు నుండి నేర్చు కున్నవాడు తనకు మించిన విజ్ఞానవంతుడు లేడు...

# శ్రీ చైతన్య స్కూల్ అక్రమ నిల్వల స్థావరంపై విద్యాశాఖ అధికారుల దాడి

**భారీగా పుస్తకాలు యూనిఫార్మ్స్ సీజ్**

**ఎ ఐ స్ ఫ్ .పి డి స్ యూ విద్యార్థి సంఘాల ఫిర్యాదుతో తక్షణమే స్పందించిన ఎంఈఓ**



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే జూన్10: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఒక ప్రైవేట్ ఇళ్లలో భారీ ఎత్తున పాఠశాల టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్ మరియు యూనిఫార్మ్‌లను నిల్వ ఉంచి, విద్యార్థుల తల్లిదండ్రులను బలవంతం చేస్తూ అధిక ధరలకు విక్రయిస్తున్న శ్రీ చైతన్య స్కూల్ అక్రమ స్థావరంపై విద్యాశాఖ అధికారులు మెరుపు దాడి నిర్వహించారు. ఏ ఐ స్ ఫ్ మరియు పి డి స్ యూ విద్యార్థి సంఘాల మండల జిల్లా కమిటీల నాయకులు ఇచ్చిన లిఖితపూర్వక ఫిర్యాదుపై మండల విద్యాధికారి (ఎం ఈ ఓ) గారు తక్షణమే స్పందించి ఈ తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో విద్యాశాఖ నిబంధనలను పూర్తిగా ఉల్లంఘిస్తూ, ఎలాంటి అనుమతులు లేకుండా ప్రైవేట్ గృహంలో గుట్టలుగా నిల్వ ఉంచిన వేలాది పుస్తకాలను, యూనిఫార్మ్స్ మరియు బెల్టులు, టైలను అధికారులు గుర్తించారు. విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతూ, మార్కెట్ ధరల కంటే విపరీతమైన అధిక ధరలకు విక్రయిస్తున్న ఈ సరుకునంతటినీ అధికారులు అక్కడికక్కడే స్వాధీనం చేసుకొని (సీజ్), ఆ గదికి విద్యాశాఖ అధికారిక సీల్‌ను వేశారు.

చట్టపరమైన చర్యలు: నిబంధనలకు విరుద్ధంగా అక్రమ వ్యాపారానికి తెరలేపిన శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యంపై మరియు ఇందుకు సహకరించిన బాధ్యులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు తెలిపారు. ?బలవంతపు కొనుగోళ్లు చెల్లవు: ఏ ప్రైవేట్ లేదా కార్పొరేట్ పాఠశాల కూడా విద్యార్థులను నిర్దిష్ట దుకాణాల్లో లేదా పాఠశాల పరిధిలోనే పుస్తకాలు, యూనిఫార్మ్స్ కొనాలని ఒత్తిడి చేయరాదని, అలా చేస్తే గుర్తింపు రద్దుకు సిఫార్సు చేస్తామని హెచ్చరించారు. కొనసాగనున్న తనిఖీలు: రాబోయే రోజుల్లో మండలం జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల ఫీజుల దోపిడీపై, పుస్తకాల విక్రయాలపై ప్రత్యేక నిఘా ఉంచి నిరంతర తనిఖీలు నిర్వహిస్తామని విద్యాశాఖ అధికారులు స్పష్టం చేశారు.

విద్యార్థి సంఘాల హెచ్చరిక: "కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీపై విద్యాశాఖ తీసుకున్న ఈ చర్యను స్వాగతిస్తున్నాము. భవిష్యత్తులో ఏ పాఠశాల అయినా ఇలాంటి అక్రమాలకు పాల్పడితే ఎ ఐ స్ ఫ్ మరియు పి డి స్ యూ ఆధ్వర్యంలో బద్దలు కొడతాము. తల్లిదండ్రులను పీల్చి పిప్పి చేసే ఏ ప్రైవేట్ యాజమాన్యాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. ఈ కార్యక్రమంలో ఏ ఐ స్ ఫ్ కార్యదర్శి కైలాష్ మరియు పి డి స్ యూ అధ్యక్షులు వెంకటేష్ మండల జిల్లా నాయకులు విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆదర్శంగా నిలిచిన గ్రామ సర్పంచ్

**– ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్స్ తీసుకుంటున్న ప్రజాప్రతినిధులు వారి పిల్లలు**

**– ఇద్దరు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన సర్పంచ్**

ధర్మపురి, జూన్ 10 (వాయిస్ టుడే) : జగిత్యాల జిల్లాలోని బుగ్గారం మండలం లోని బీరు సాని గ్రామానికి చెందిన సర్పంచ్ కారుకూరి శరణ్య చంద్రశేఖర్ తమ ఇద్దరు పిల్లలను స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించి ఆదర్శంగా నిలిచారు. వార్డు సభ్యులు బర్రె లత వెంకటేష్, గూడ నగేష్ కూడా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి గ్రామస్తులకు ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను సర్కారు బడిలో చేర్పించి బడిని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. సర్కారు బడిని బతికించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి పురుషోత్తం, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, వార్డు సభ్యులు, లలిత అంజయ్య, జ్యోతి సుధాకర్, సంధ్యారాణి మధు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఎస్ పి ఎఫ్ ఆధ్వర్యంలో పాఠశాలలో స్వచ్ భారత్

నాగార్జునసాగర్, జూన్, 10: వాయిస్ టుడే: నందికొండ మున్సిపాలిటీ, నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలో బుధవారం నాగార్జునసాగర్ యూనిట్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలోస్వచ్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ పి ఎఫ్ నాగార్జునసాగర్ యూనిట్ అసిస్టెంట్ కమాండెంట్ బి రాజు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక యాక్షన్– 99 కార్యక్రమంలో భాగంగా ఎస్ పి ఎఫ్ డైరెక్టర్ జనరల్ స్వాతి లక్రా, జోన్ డిఐజి మాధవరావు ఆదేశాల మేరకు నాగార్జున సాగర్లోని అభిరామేశ్వరరావు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో చెత్తను, వృధా ప్లాస్టిక్ ను ఏరివేసి స్వచ్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లుగా తెలిపారు. ప్రతి ఒక్కరు తమ ఇల్లు, దాని పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా వుండే విధంగా బాధ్యతగా వుండాలని అప్పుడే పర్యావరణ పరిరక్షణతో పాటు, జీవన మనుగడకు దోహదం చేసినవారు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ డ్యాం ఎస్ పి ఎఫ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఎస్ఐలు రఘు, వెంకటేశ్వర్లు, ఏ ఎస్ ఐ లు పుల్లయ్య, రవీందర్,యూసుఫ్ లు జెన్కో,సాగర్ డ్యాం ఎస్ పి ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**ముదిగొండ మండల వ్యవసాయ అధికారిణి సరిత**



ముదిగొండ మండలం జూన్ 10 వాయిస్ టుడే : రైతులకు నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే చట్టపరంగా అత్యంత కఠిన చర్యలు ఉంటాయని ముదిగొండ మండల వ్యవసాయ అధికారిణి (ఊూ) సరిత హెచ్చరించారు. మండల కేంద్రంలోని 'గ్రోమోర్ సెంటర్'ను ఆమె పోలీస్ సిబ్బందితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణంలోని విత్తనాల నిల్వలను, స్టాక్ రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసిన ప్రతి రైతుకూ విక్రేతలు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని, దుకాణంలోని నిల్వల వివరాలను ఎప్పటికప్పుడు స్టాక్ రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. మార్కెట్లో ఎక్కడైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే వ్యవసాయ అధికారులకు లేదా పోలీసులకు ఫిర్యాదు చేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది, వ్యవసాయ శాఖ ప్రతినిధులు పాల్గొన్నారు.



## మద్యం సేవించి వాహనాలను నడపటం చట్టరీత్యా నేరం

**హుజూర్ నగర్ సిఐ చరమంద రాజు**

హుజూర్ నగర్, జూన్, 10 (వాయిస్ టుడే ప్రతినిధి): మద్యం సేవించి వాహనాలను నడపడం చట్టరీత్యా నేరమని హుజూర్ నగర్ సీఐ చరమంద రాజు అన్నారు. జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ఆయన స్థానిక పోలీస్ సిబ్బందితో కలిసి పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వలన ప్రమాదాలు జరిగి ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించేవారు సీటు బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలన్నారు. మైనర్లు వాహనాలు నడపటం ,అతివేగం, ట్రిపుల్ రైడింగ్ లపై, ప్రత్యేక నిగా ఉంటుందని, మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారి తల్లితండ్రులను పోలీస్ స్టేషన్ కు పిలిపించి యువతకు కౌన్సిలింగ్ ఇస్తామన్నారు. వాహనాలు నడుపుతూ ఫోన్ మాట్లాడటం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి అన్నారు. వాహనాలు నడిపేటప్పుడు ఫోను మాట్లాడరాదన్నారు. వాహనదారులు రోడ్డు నియమ నిబంధనలు పాటించి ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ ఐ చలికంటి నరేష్, పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయం

**అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు**

**మున్సిపల్ కమిషనర్ మనోహర్**



రాయికల్( వాయిస్ టుడే): విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించడం అభినందనీయమని మున్సిపల్ కమిషనర్ మనోహర్ అన్నారు. రాయికల్ పట్టణంలో "ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా బుధవారం 10వ వార్డు లో "వార్డు సభ"ను మేరు సంఘ భవనంలో నిర్వహించారు. వర్షాకాలంలో ఏర్పడే ముందస్తు చర్యలు,తడి చెత్త –పొడి చెత్త సేకరణ,పర్యావరణ పరిరక్షణ,నీటి పొదుపు,ఇంకుడు గుంతల ఏర్పాటు,మహిళల సంరక్షణ,అరైవ్ –ఎలైవ్,ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు.మహిళ గ్రూప్ సభ్యులకు ఇందిరమ్మ చీరను పంపిణీ చేశారు.వార్డు లోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాలని సూచించారు.ఇందిరమ్మ ఇండ్లు, నూతన పెన్షన్ పథకాల కోసం వచ్చిన దరఖాస్తులను స్వీకరించి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని తెలిపారు.అనంతరం పదో వార్డు కౌన్సిలర్ మచ్చ గంగలక్ష్మి ఆధ్వర్యంలో పదవ తరగతి,ఇంటర్మీడియట్,పాలిటెక్నిక్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 14 మంది విద్యార్థులను సాల్వతో ఘనంగా సన్మానించి కాలేజీ బ్యాగులను అందించారు. 10మంది చిన్నారులకు పలక,వాటర్ బాటిల్, స్లేట్ పెన్సిల్ బాక్స్ అందించి అక్షరాభ్యాసం చేయించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థులు,యువత ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలంటే విద్య ఒక్కటే మార్గమని అలాంటి విద్యను ప్రణాళికతో చదివితే ఫలితాలు సాధించవచ్చని అన్నారు.తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను వృధా చేయకుండా కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు.విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు వారికి ఇష్టం ఉన్న రంగాన్ని ప్రోత్సహించి విజయం సాధించేలా తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు తోడ్పాటు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ 10వ వార్డు కౌన్సిలర్ మచ్చ గంగలక్ష్మి,జూనియర్ అసిస్టెంట్ హరీష్, సుష్మ,వార్డు అధికారి ప్రత్యూష, నాయకులు మచ్చ శేఖర్, బాపురపు నరసయ్య,రాజీవ్,లింగంపల్లి సుభాష్,కాశవేణి రాజేష్,రాంప్రసాద్,గంగారెడ్డి, మల్లేష్, మెప్మా సుజాత ,అనూష, శ్యామల, అంగన్వాడి ఉపాధ్యాయులు ఉమా,పుష్పలత,ఏ ఎన్ ఎం ఫాతిమా,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## వర్షాకాలం వరదలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే జూన్ 10: నిర్మల్ జిల్లా నిర్మల్ పట్టణంలో వర్షాకాలం భారీ వర్షాలు కురిసినప్పుడు రోడ్లపై నీరు నిలువ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పట్టణంలో గతంలో వర్షాలు కురిసి నీటిమయమైన శివాజీ చౌక్ మంచిర్యాల చౌరస్తా, విశ్వనాథ్ పేట్, సిద్దాపూర్ వాగు ప్రాంతాలను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ వర్షాకాలంలో పట్టణంలో ఎక్కడ కూడా రోడ్లపై వర్షపు నీరు నిల్వ ఉండరాదని పేర్కొన్నారు. వర్షపు నీరు నిల్వ ఉండకుండా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని చెప్పారు. అధికారులు వర్షాకాలం పూర్తయ్యేంతవరకు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పట్టణ ప్రజలకు వరద నీటి వల్ల ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. డ్రైనేజీలు, నాళాలు పరిశీలించారు. ఎప్పటికప్పుడు పూడికలు తీసివేస్తూ నీటి ప్రవాహానికి ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు. ఈ పరిశీలనలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రవిబాబు, తహసిల్దార్ రాజు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## కేంద్ర ప్రభుత్వం పరిపాలన చేసే అర్హత కోల్పోయింది

**కామ్రేడ్ ఎస్ విలాస్, సి పి ఐ రాష్ట్ర సమితి సభ్యులు**


నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే జూన్ 10: నిర్మల్ జిల్లా దేశ వ్యాప్త పిలుపులోభగంగా భారత కమ్యూనిస్ట్ పార్టీ సి పి ఐ ఆధ్వర్యంలోలో కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ పెట్రోల్, డీజిల్ ధరలను వైతిరేకంగా ధర్నా ఆర్డిఓ కార్యాలయం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిధి గా కామ్రేడ్ ఎస్ విలాస్ సి పి ఐ రాష్ట్ర సమితి సభ్యులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పరిపాల చేసే అర్హత కోల్పోయిందని అన్నారు. యుద్ధం బుచ్చి చూయించి దేశ ప్రజల నడ్డి విరుసుతుందని అన్నారు. వాంట గ్యాస్ ధరలు ఆకాశానికి అంటుకున్నాయని. మహిళలు మన్ను పోస్తున్నారని అన్నారు. మధ్య తరగతి ప్రజలు పెట్రోల్ కొనుకొనే పరిస్థితి లేదని అన్నారు ఇప్పుడు మోడీ పరిపాలన తో మధ్య తరగతి లేకుండా అయినరాని అన్నారు. గౌరవ ప్రదంగా బతకడానికి కనీసం వేతనం లేదని అన్నారు. బికారిలకు ఇచ్చే విధంగా పెన్షన్ ఉందని, డీజిల్ ధరలు పెంచి నిత్యావసర వస్తుల ట్రాన్స్పోధరలు పెరిగి ప్రజలు అష్ట కష్టాలు పదే పరిస్థితి ఉందని అన్నారు. కామ్రేడ్ భూక్యా రమేష్ మాట్లాడుతూ బీజేపీ సమయం అయిపోయిందని అన్నారు. చిటికెడు బంగారం 1.60 లక్షవుగా ఉందని వి ఎన్ డి ఐధరలు కోన లేని పరిస్థితి ఉదని అన్నారు. 10 సంవత్సరాలు పండుగ మోడీ జరుపుకోవడం దేనికి అన్నారు.. మోడీ ప్రజా వైతిరేక విధానలే శాపంగా మతి కుర్చీ పోతుందని అన్నారు. ఈరోజు కార్యక్రమం లో కామ్రేడ్ ఎస్ యన్ రెడ్డి సి పి ఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, కోట్ల నారాయణ సి పి ఐ నాయకులు,, లక్ష్మి,,ఉమా పోషవ్వ, గంగయ్య,, తదితరులు పాల్గొన్నారు.



## ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క బీమా పరిహారం అందజేత

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే జూన్ 10: నిర్మల్ జిల్లా బాసరలో లైన్ మ్యాన్ గా పనిచేస్తూ రోడ్డు ప్రమాదంలో వృత్తి చెందిన ప్రమోద్ కుమార్ నామిని స్వప్నకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూపాయలు కోటి బీమా క్లైమ్ ను సకాలంలో పరిష్కరించింది. టీజీఎన్ పి డి సి ఎల్ తో కుదిరిన ఎం ఓ యు ప్రకారం ఈ బీమా సౌకర్యం కల్పించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క బ్యాంక్ తరపున చెక్కును బాధితులకు అందజేశారు. ఖాతాదారుల కుటుంబాలకు కష్టకాలంలో ఆర్థిక సాయం అందించడం బ్యాంక్ బాధ్యత అని అధికారులు తెలిపారు.

## బాసర గీత భవన్ పూజ దాదాజీ ప్రవచనం అందరికీ ఆహ్వానం



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే జూన్ 10: నిర్మల్ జిల్లా బాసర గీతా భవన్ కేంద్రంలో ఈరోజు సాయంత్రం ఏడు గంటలకు పూజ దాదాజీ ప్రవచనం కార్యక్రమం జరగనున్నది. నేను తప్పకుండా వెళ్తాను అనే సంకల్పంతో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని నిర్వాహకులు గాదే గోపాల్ తెలిపారు. స్వాధ్యాయ భక్తులందరూ హాజరై పూజ దాదాజీ వారి ప్రభావంతమైన విచారాలను విని మార్గ దర్శనం పొందాలని అలాగే వారికి కృతజ్ఞత పూర్వకంగా నమస్కారాలు తెలిపేందుకు ఆత్మీయ పరిహార బంధువులందరూ తప్పక హాజరుకావాలని కోరుచున్నాను దాదాజీ స్వాధ్యాయ పరివారం అందరూ రాగలరు.

RNI No: TGTEL/25/A2049 VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం.. తెలుగు దినపత్రిక
హైదరాబాద్
గురువారం 11 జూన్ 2026



## నూతన వధూవరులను ఆశీర్వదించిన జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు.పి. నరసింహారెడ్డి

ఝరాసంగం జూన్10 (వాయిస్ టుడే) : జహీరాబాద్ మండలంలోని అల్గోల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మారుతి సోదరులు ప్రభు. కుమారుడికి.వివాహ వేడుకలు పాల్గొన్న. జహీరాబాద్ మండల అధ్యక్షులు. పి నరసింహారెడ్డి. కాంగ్రెస్ పార్టీ నాయకులు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి. నరసింహారెడ్డి, సీడీసీ డైరెక్టర్ జి. మల్లారెడ్డి, మల్చల్మ సొసైటీ వైస్ చైర్మన్ ఇమామ్ పటేల్, ఎస్సీ సెల్ కే. భీమయ్య, సీనియర్ నాయకులు కే. నర్సింలు, గ్రామ నాయకులు మారుతి, లాజర్, మాజీ సర్పంచ్ జ్యోతి మోహన్, మాజీ ఎంపీటీసీ తుకారం తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.వివాహ వేడుకలో నాయకులు కుటుంబ సభ్యులను అభినందించి, వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఘనంగా బొరపట్ల గ్రామ ఉపసర్పంచ్ పొట్ల చెరువు కృష్ణ జన్మదిన వేడుకలు

నర్సాపూర్ (వాయిస్ టుడే) : హత్నూర మండలం పరిధిలోని బోరుపట్ల గ్రామ ఉపసర్పంచ్ పొట్ల చెరువు కృష్ణ గారి జన్మదిన వేడుకలు గ్రామ సర్పంచ్ గంగిరెడ్డి మాజీ సర్పంచ్ కిష్టయ్య పాలకవర్గ సభ్యులు పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బోరు పట్ల ఉప సర్పంచ్ కృష్ణ మాట్లాడుతూ తనపై ప్రేమతో జన్మదిన వేడుకలు నిర్వహించినందుకు తనకు ఎంతో సంతోషంగా ఉందని ఆయన తెలిపారు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు ఈ జన్మ దిన వేడుకల్లో పాలకవర్గ సభ్యులు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర డిజిపి సి.పి. ఆనంద్‌కు నిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయంలో ఘన స్వాగతం



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే జూన్ 10: నిర్మల్ జిల్లాకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) సి.వి.ఆనంద్ ఐపీఎస్ ను, నిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయంలలో నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఐఏఎస్, నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.రాష్ట్ర డిజిపితో పాటుగా ఉమెన్ సేఫ్టీ, సిఐడి, ఏసీబీ డిజిపి చారు సిన్హా ఐపీఎస్, మల్టీ జోన్ ఐజి చంద్ర శేఖర్ ఐపీఎస్ లను కూడా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ స్వాగతం పలికిన వారిలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఐఏఎస్, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ తో పాటు, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్)ఉపేందర్ రెడ్డి భైంసా ఏఎస్పీ సాయికిరణ్ ఐపీఎస్, నిర్మల్ డిఎస్పీ శ్రీనివాస్, ఏఓ యూనస్ అలీ, పోలీసు అధికారులు ఉన్నారు.

## తెలంగాణ రాష్ట్ర డీజీపీ సి.వి.ఆనంద్ ఐపీఎస్, జిల్లా పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే జూన్ 10 : తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) సి.వి.ఆనంద్ ఐపీఎస్, ఈరోజు నిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయంలో, జిల్లా పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, సైబర్ నేరాల నివారణ, ట్రాఫిక్ నిర్వహణ, ప్రజల నుండి వచ్చే ప్రతి ఫిర్యాదును స్వీకరించి, వాటిపై సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీసు సేవలు ప్రజలు గుర్తుంచుకునే విధంగా, ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచేలా అందించాలని తెలిపారు.ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర డీజీపీ సి.వి.ఆనంద్ ఐపీఎస్ తో పాటు,ఉమెన్ సేఫ్టీ, సిఐడి, ఏసీబీ డిజిపి చారు సిన్హా ఐపీఎస్, మల్టీ జోన్ ఐజి చంద్ర శేఖర్ ఐపీఎస్, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్, జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# కేసీఆర్ నాయకత్వంలో తిరిగి అధికారంలోకి తీసుకురావాలి

**వైఎస్ఆర్ నగర్ గుడిసెవాసులకు అండగా నిలవాలి**

**ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**

**కాజీపేటలో 47,62,63 డివిజన్ల బూత్ లెవల్ ఏజెంట్ల సమావేశం..**



కాజీపేట,వాయిస్ టుడే: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసి తిరిగి అధికారంలోకి తీసుకురావాలని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్,మాజీ ఎమ్మెల్యే,హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ దాస్యం వినయ్ భాస్కర్ పిలుపునిచ్చారు. బుధవారం బాపూజీనగర్ పోచమ్మ గుడి కమ్యూనిటీ హాల్‌లో 47,62,63 డివిజన్ల బూత్ లెవల్ ఏజెంట్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఇటీవల మృతి చెందిన బీఆర్ఎస్ నాయకుడు సోనీ భాయ్‌కు సంతాపం ప్రకటించి,తెలంగాణ ప్రజలకు సేవ చేసేందుకు ప్రజల తరపున పోరాడేందుకు పునఃరంకితం అవుదామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేయాలని, ఎస్ఐఆర్ ప్రక్రియలో పార్టీ శ్రేణులు సమర్థవంతంగా పాల్గొనాలని సూచించారు. పార్టీపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడంతో పాటు,బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని కోరారు. కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ పాలనకు,కాంగ్రెస్ ప్రభుత్వ రెండున్నరేళ్ల పాలనకు మధ్య ఉన్న తేడాను ప్రజలకు తెలియజేయాలని పేర్కొన్నారు.

వైఎస్ఆర్ నగర్ గుడిసెవాసులకు అండగా నిలవాలని,పేద ప్రజల సమస్యలపై పోరాటం కొనసాగించాలని అన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల పంపిణీకి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని,అయితే పంపిణీలో కొన్ని అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించారు. పేదల కోసం డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టింది బీఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ అని పేర్కొన్నారు. ప్రజల తరపున పోరాడు తున్నందుకు కేసులు పెట్టినా వెనక్కి తగ్గబోమని, సోషల్ మీడియా ద్వారా పార్టీ వాణిని మరింత బలంగా వినిపించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాజీపేటలో రహదారులు, డ్రైనేజీలు, కమ్యూనిటీ హాళ్లు,మార్కెట్లు,పలు భవనాల నిర్మాణం, ఐటీఐ కళాశాల ఏర్పాటు,కోచ్ ఫ్యాక్టరీ సాధన కోసం ఉద్యమం,సంక్షేమ పథకాల ద్వారా వేలాది మందికి లబ్ధి చేకూర్చడం వంటి అభివృద్ధి కార్యక్రమాలను బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా పలువురు యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్ సంకు నర్సింగ్,బీఆర్ఎస్ పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి నార్లగిరి రమేష్,డివిజన్ అధ్యక్షులు దువ్వ కనకరాజు,పొలెపల్లి రామ్మూర్తి,గబ్బెట శ్రీనివాస్,శిరుమల్ల దశరథం,తేలు సారంగపాణి,పాలడుగుల శివకుమార్,సుంచు అశోక్,మాచర్ల ప్రభాకర్,కోంద్ర శంకర్,కుమ్మరి రాజ్ కుమార్, బెదరకోట రంజిత్,బరిగెల వినయ్, మహమూద్, మర్యాల కృష్ణ,తండమల్ల వేణు,బాచి, రాంచందర్, రాజ్ కుమార్, పోతుల సాంబయ్య, సునంద్, హుస్సేన్, వెంకట్, యాకూబ్, కిట్టు,రాజేష్, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## డ్రగ్స్ నిర్మూలనకు అన్ని వర్గాల ప్రజలు అధికారులు కలిసికట్టుగా పోరాడాలి

**హుజూర్ నగర్, ఎస్ఐ,చలికంటి నరేష్**

హుజూర్ నగర్: జూన్, 10 (వాయిస్ టుడే ప్రతినిధి): డ్రగ్స్ నిర్మూలనకుఅన్ని వర్గాల ప్రజలు అధికారులు కలిసికట్టుగా పోరాడాలని హుజూర్ నగర్ పట్టణ ఎస్ఐ చలికంటి నరేష్ అన్నారు సమాజాన్ని పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాల (డ్రగ్స్) మహమ్మారిని అంతమొందించడమే లక్ష్యంగా తెలంగాణ పోలీస్ ఈగల్ టీం నేతృత్వంలో సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా వినూత్న, ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు పట్టణంలో గల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు స్థానిక ప్రభుత్వ వైద్యులు, రెవెన్యూ, పంచాయతీ రాజ్ మరియు ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి పోలీస్ అధ్వర్యంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటామని ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో యువతను, ప్రజలను డ్రగ్స్ భూతం పట్టిపీడిస్తోంది. మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించాల్సిన బాధ్యత కేవలం పోలీస్ శాఖపైనే కాకుండా, సమాజంలోని ప్రతి ఒక్కరిపైనా ఉంది. ప్రజల్లో, ముఖ్యంగా యువతలో విస్తృత అవగాహన కల్పించేందుకే ఈ ప్రత్యేక మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాం. మొక్కలు ఎలాగైతే జీవాన్ని ఇస్తాయో, డ్రగ్స్‌కు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడం కూడా అంతే ముఖ్యం అని చాటిచెప్పడమే మా సంకల్పం, మొక్కలు నాటే ఈ వినూత్న కార్యక్రమం ద్వారా డ్రగ్స్ నిర్మూలనకు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు, అధికారులు కలిసికట్టుగా పోరాడాలని సూర్యాపేట పోలీస్ పిలుపునిచ్చింది అన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ బలరాం రెడ్డి,పోలీస్ బృంది, ప్రభుత్వ అధికారులు, వైద్యులు పాల్గొన్నారు.



## నూతనంగా వీధిలో చేరిన గ్రామపంచాయతీ కార్యదర్శి నీ సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఝరాసంగం జూన్10 (వాయిస్ టుడే) : ఝరాసంగం మండలం కమాల్ పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి సంగమేశ్వర్ నూతనంగా విధుల్లో చేరిన సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి గ్రామ ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని నన్ను సన్మానించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సంపూర్ణ సంగ్రామ్ పాటిల్, మాజీ ఎంపీటీసీ మారుతి రావు పాటిల్,మాజీ ఉప సర్పంచ్ మోహన్, వార్డు మెంబరు రాజారాం రావు, వార్డు మెంబర్ బండారి మల్లేష్, గ్రామ యువకులు దన్నారం, సంజీవులు బొడ్డు, శంకర్ అలిగే, రాజు రిపోర్టర్ బొడ్డు, నాగేష్, ముక్తార్, ఖాజా టి, భీమన్న , టి, నరసింహులు, మరుపల్లి రాజు, షాబుద్దీన్ బత్తినీ,కిష్టన్న, గొర్లకాడి, సంగమేష్, బండారి వసంత్ రాసన్న, విట్టల్ ,బత్తిని మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మీనాక్షి నటరాజన్ రాజ్య సభ నామినేషన్ ఆమోదించాలి

**సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజనాల శ్రీహరి డిమాండ్**



వరంగల్ ( వాయిస్ టుడే ) జూన్ 10 : తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరించడం చాలా దుర్మార్గమని సీనియర్ కాంగ్రెస్ నాయకులు గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి అన్నారు. భారత రాజ్యాంగన్ని తిరస్కరించడం ఒక దళిత మహిళ ఏదో ఒక మహిళపై క్రమశిక్షణ చర్య తీసుకోలేదని అది క్రిమినల్ కేసుగా వక్రీకరించి రాజ్యసభ నామినేషన్ తిరస్కరించడం బిజెపి దురదృష్ట చర్య అని రాజనాల అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎంతో సఖ్యతతో నటరాజన్ కీలక పాత్ర పోషించిందనీ అయన అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా వ్యవహరిస్తూ పార్టీ లో తనదైన శైలిలో అందరిని కలుపు కుంటూ ఆమె వెళ్ళుతుందని, 2029లో దేశం లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తుందని భయంతో బీజేపీ పార్టీ ఇట్లాంటి చర్యలకు పూనుకున్నారాని అయన అన్నారు. వెంటనే ఆమె రాజ్యసభ నామినేషన్ ఆమోదించాలని రాజనాల శ్రీహరి డిమాండ్ చేశారు.

## CEO INDIA ముఖచిత్రంపై తెలంగాణ విద్యావేత్త పసుల మహేష్

**హోలిస్టిక్ ఎడ్యుకేషన్‌లో విశిష్ట సేవలకు అరుదైన గౌరవం**




కరీంనగర్, జూన్ 10 (వాయిస్ టుడే): తెలంగాణ విద్యారంగానికి మరో అరుదైన గౌరవం దక్కింది. ఐవీ విద్యా సంస్థల అధినేత, ప్రముఖ విద్యావేత్త పసుల మహేష్ ప్రతిష్టాత్మక 'సీఈఓ ఇండియా' మ్యాగజైన్ ముఖచిత్రంపై స్థానం సంపాదించారు. హోలిస్టిక్ ఎడ్యుకేషన్ రంగంలో అందిస్తున్న విశిష్ట సేవలు, విద్యార్థుల సమగ్రాభివృద్ధికి చేస్తున్న కృషి, భవిష్యత్తు విద్యకు మార్గదర్శకుడిగా నిలుస్తున్న నాయకత్వానికి గుర్తింపుగా ఈ గౌరవం లభించింది. విద్య అనేది కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా విద్యార్థులను జీవిత నాయకులుగా తీర్చిదిద్దే సాధనమనే నమ్మకంతో ముందుకు సాగుతున్న పసుల మహేష్, ఐవీ పాఠశాలను విలువలతో కూడిన ఆధునిక విద్యకు ప్రతీకగా తీర్చిదిద్దుతున్నారు. "పాఠశాల ఒక దేవాలయం... విద్యార్థులు మన సొంత పిల్లలు" అనే భావనతో ఆయన చేపడుతున్న కార్యక్రమాలు విద్యా రంగంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చిపెట్టాయి.

2018లో అతి తక్కువ మంది విద్యార్థులతో ప్రారంభమైన ఐవీ పాఠశాల నేడు కార్పొరేట్ విద్యాసంస్థలకు పోటీగా నిలిచే స్థాయికి ఎదగడం వెనుక ఆయన దూరదృష్టి, క్రమశిక్షణ, నిబద్ధత, అలుపెరుగని కృషి ప్రధాన కారణాలుగా నిలిచాయి. విద్యార్థులలో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, సృజనాత్మకత, సామాజిక బాధ్యత పెంపొందించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఇటీవల నిర్వహించిన ఎన్ఎస్ఏ--2026 జాతీయ స్థాయి ఎంపికల్లో ఐవీ పాఠశాలకు దక్షిణ భారతదేశంలోని టాప్--50 ఫ్యూచరిస్టిక్ అండ్ ప్రోగ్రెసివ్ స్కూల్స్ జాబితాలో చోటు దక్కడం మరో ఘనతగా నిలిచింది. అకాడమిక్ ఎక్సలెన్స్, వినూత్న బోధన విధానాలు, హోలిస్టిక్ ఎడ్యుకేషన్, టెడ్--ఎడ్ టాక్స్, ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలు, ఆధునిక సాంకేతిక ఆధారిత బోధన, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలు ఈ విజయానికి బలమైన పునాదిగా నిలిచాయి.

విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం క్రీడలు, కళలు, సాంస్కృతిక కార్యక్రమాలకు సమాన ప్రాధాన్యం ఇస్తూ "ఆరోగ్యకరమైన మనసు -- ఆరోగ్యకరమైన శరీరం" అనే భావనతో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యవంతులుగా ఎదగాలనే లక్ష్యంతో అనేక వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తున్నారు. సామాజిక సేవలోనూ పసుల మహేష్ పాత్ర విశేషమైనది. కరీంనగర్ రన్నర్స్ అండ్ సైక్లిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. మహిళా దినోత్సవం సందర్భంగా వాకథాన్‌లు, సైక్లింగ్ ర్యాలీలు, ఫిట్‌నెస్ అవగాహన కార్యక్రమాలతో పాటు, కోవిడ్ క్లిష్ట సమయంలో 'వర్చువల్ రన్నింగ్' కార్యక్రమాల ద్వారా ప్రజల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించారు. ఈ సందర్భంగా పసుల మహేష్ మాట్లాడుతూ, "విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రపంచ స్థాయి విద్యను అందించడమే మా లక్ష్యం. మార్కులు మాత్రమే కాదు, మానవత్వం, నాయకత్వం, సామాజిక బాధ్యతలను పెంపొందించే విద్యే నిజమైన విద్య" అని అన్నారు. సీఈఓ ఇండియా ముఖచిత్రంపై చోటు దక్కడం ద్వారా తెలంగాణ విద్యారంగ ప్రతిష్టను జాతీయ స్థాయిలో మరింత పెంచిన పసుల మహేష్‌కు విద్యావేత్తలు, తల్లిదండ్రులు, సామాజికవేత్తలు అభినందనలు తెలియజేస్తున్నారు.



## ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ వాకర్స్ అసోసియేషన్ ప్రమాణ స్వీకారం

**వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని**

హనుమకొండ,వాయిస్ టుడే: ఇటీవల నిర్వహించిన హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ మైదానంలో వాకర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షులుగా దొంతి తిరుపతి రెడ్డి,ఉపాధ్యక్షులుగా నాగవెల్లి యుగేందర్,కార్యదర్శిగా బిరుదురాజు రఘురామరాజు,సంయుక్త కార్యదర్శిగా తాళ్లపెల్లి రవీందర్,కోశాధికారిగా సలీం,కార్యవర్గ సభ్యులుగా సంకేపల్లి దివాకర్ రెడ్డి,ఆడెపు భాస్కర్ తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించడంలో వాకర్స్ అసోసియేషన్ కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. సమాజ సేవా కార్యక్రమాల్లోనూ ముందుండి పనిచేస్తూ ఆదర్శంగా నిలవాలని నూతన కార్యవర్గ సభ్యులకు సూచించారు. నూతన కమిటీ విజయవంతంగా పనిచేసి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ప్రతినిధి మట్ట రాజశేఖర్ రెడ్డి,ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు,వాకర్స్ అసోసియేషన్ సభ్యులు,వాకర్లు ఇతర ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**